ప్రజాశక్తి

శుక్రవారం 7 నవంబర్ 2025 12 పేజీలు

గుంటూరు పల్నాడు

తుపాను

నష్టం రూ.800 కోట్లు

తుపాను రోజున తాడేపల్లి ప్రాంతంలో ధ్వంసమైన అరటితోట

- తుది అంచనాల్లో పంటల నష్టం భారీగా తగ్గింపు
- శాఖల వారీగా వివరాలను రూపొందించిన అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మొంథా తుపాను వల్ల జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు వివిధ శాఖలకు మొత్తం రూ.800 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్టు జిల్లా అధికారులు అంచనా వేశారు. ప్రధానంగా పంట నష్టం కంటే ఇతర శాఖలకు సంబంధించిన ఆస్తులు, రహదారులు దెబ్బతినడం వల్ల అధిక నష్టం వాటిల్లినట్లు వివరాలను నమోదు చేశారు. భారీగా పంటలు నీట మునిగినా వర్షం నీరు బయటకు పోయిన తరువాత పంటల నష్టంను గణనీయంగా తగ్గించారు.

వివిధ నిబంధనల ప్రకారం జిల్లాలో 5405 ఎకరాల్లోనే వరి, పత్తి, అపరాల పంటలకు నష్టం వాటిల్లింది. ఉద్యాన పంటలకు సంబంధించి కేవలం 580 ఎకరాల్లో అరటి, కంద, పసుపు, తమలపాకు, బొప్పాయి, మిర్చి, కూరగాయల తోటలకు నష్టం వాటిల్లిందని తేల్చారు. అయితే నష్టం వివరాల నమోదుపై అధికారులు చాలాచోట్ల తమ పేర్లు నమోదు చేయలేదని రైతులు వాపోతున్నారు. అధిక వర్షాలు కురిసిన, గాలులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పలు గ్రామాల్లో పత్తి పంటకు సంబంధించి పొలాల్లో నీరు నిలబడి కింద భాగంలో మొక్కలు దెబ్బతిన్నా పైన ఉన్న మొక్కలు పచ్చగా ఉన్నాయని పేర్లు నమోదు చేయలేదని గుంటూరు మండలం జొన్నలగడ్డలో రైతులు వాపోతున్నారు. కాకుమాను, పెదనందిపాడులో వేలాది ఎకరాలు ముంపనకు గురైనా కేవలం 2 వేల ఎకరాల్లోనే నష్టం చూపారు.

ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు రైతులకు శరాఘాతంగా మారాయి. 33 శాతానికిపైగా పంట నష్టం అంటూనే పంట ఎదుగుదలతో పాటు భవిష్యత్తులో పంట నిలదొక్కుకుంటుందని చెబుతూ నష్టం అంచనాల నుంచి రైతులను మినహాయించారు. ఈ-క్రాప్ నమోదు చేసుకోని రైతులకు పంట నష్టం జరిగినా నమోదును మినహాయిస్తున్నారు. తొలుత 60 వేల ఎకరాల్లో వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు ప్రాథమిక అంచనాలు రూపొందించి చివరకు 5405 ఎకరాల్లోనే పంటనష్టం

4లో

పత్తిపంటను పరిశీలిస్తున్న సిపిఎం, రైతు సంఘాల నాయకులు

రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు

పంటనష్టం అంచనాల్లో అన్యాయం : రైతుసంఘాలు

ప్రజాశక్తి-గుంటూరు

మొంథా తుపాను వల్ల నష్టపోయిన రైతుల్ని ఆదుకుంటామని చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల్ని మోసం చేశాయని సిపిఎం, రైతు సంఘాల నాయకులు విమర్శించారు. గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామంలో దెబ్బతిన్న పత్తిపైరును సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రంగారెడ్డి తదితరులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుపానుకు ముందు ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి తుపాను వల్ల దెబ్బతిన్న ప్రతిరైతును ఆదుకుంటామని ఆర్భాటంగా పత్రికల్లో, టీవీల్లో ఉదరగొట్టారని, కానీ ఆచరణలో శూన్యమని అన్నారు. జిల్లాలో సుమారు 60 వేల ఎకరాలు పత్తిసాగు చేయగా అందులో సగంపైగా పంట దెబ్బ తిన్నదందని చెప్పారు. అయితే పంటనష్టం అంచనాల్లో ఏమాత్రం దెబ్బతిన్న పైర్లను పరిశీలించకుండా మొక్కుబడిగా హడావుడిగా తప్పుడు నివేదికలతో పంట నష్టం జాబితా తయారు చేశారన్నారు. గ్రామంలో క్షేత్రస్థాయిలో పంటనష్టం అంచనా వేసిన దాఖలాలు లేవన్నారు. పత్తి ఊరకెత్తిపోయి పూర్తిగా దెబ్బతినగా పై ఆకుల మాత్రమే అక్కడక్కడ పచ్చగా కనిపిస్తున్నాయన్నారు. దీనిని పరిగణనలోకి తీసుకొని నివేదికలు ఇస్తున్నారని, పంట నష్టం జరగలేదని ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో అధికారులు పంటనష్టం అంచనాలను వేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మండల స్థాయిలో పత్తి

4లో

నేడు సోవియట్ విప్లవ వార్షికోత్సవ సదస్సు

హాజరుకానున్న బి. వి.రాఘవులు

ప్రజాశక్తి-గుంటూరు

సోవియట్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా 'పెట్టుబడిదారీ విధానం - భవిష్యత్' అశంపై గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శుక్రవారం జరిగే సదస్సును జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ గురువారం ఒక ప్రకటనలో కోరారు. సాయంత్రం 4గంటలకు జరిగే సదస్సులో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, మాజీ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

సిఎం ప్రకటించినా చేనేతలకు దక్కని సాయం

- విడుదలవ్వని రూ.కోట్లల్లో బకాయిలు
- చేనేతపై జీఎస్టీని ఎత్తేయాలి : ఏపీ చేనేత కార్మిక సంఘం
- సమస్యలపై గుంటూరు ఏడీ కార్యాలయం వద్ద నేడు ధర్నా

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న పి.బాలకృష్ణ

వ్యవసాయం తరువాత ప్రధాన వృత్తిగా ఉన్న చేనేత కార్పొరేట్ విధానాల వల్ల సంక్షోభంలో చిక్కుకుందని, చేనేత కార్మికులు ఆకలిచావులు, ఆత్మహత్యలకు బలవుతున్నారని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ ఆవేదన వెలిబుచ్చారు. మండలంలోని ఆత్మకూరులో టి.ఆదిశేషు అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేనేతపై జిఎస్‌టి వేయటంతో చేనేత రంగం మరింత సంక్షోభంలోకి నెట్టబడిందని, ఇప్పుడు జిఎస్‌టి తగ్గించానని చెపుతున్నా చేనేతపై తగ్గించకపోవటం చాలా

4లో

పెట్టుబడిదారి గడ్డపై సోషలిస్టు విజయం

న్యూయార్క్ మేయర్‌గా జొహ్రాన్ మమ్దాని గెలుపును హర్షిస్తూ సభలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, సత్తెనపల్లి

కుంచనపల్లిలో మాట్లాడుతున్న హరిబాబు, సత్తెనపల్లి సభలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

పెట్టుబడిదారీ విధానాలకు ప్రత్యామ్నాయం సోషలిజమేనని కారల్ మార్క్స్ చెప్పిన మాటలను నిజం చేస్తూ పెట్టుబడిదారీ గడ్డ న్యూయార్క్‌లో సోషలిస్టు జెండా రెపరెపలాడిందని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. న్యూయార్క్ మేయర్‌గా సోషలిస్టు అయిన జొహ్రాన్ మమ్దాని గెలిచిన సందర్భంగా నరసరావుపేటలోని పల్నాడు విజ్ఞాన కేంద్రం, సత్తెనపల్లిలోని పుతుంబాక భవన్‌లో గురువారం అభినందన సభలు నిర్వహించారు. నరసరావుపేటలో సభకు సిపిఎం నాయకులు ఎస్.కె రబ్బాని, సత్తెనపల్లిలో సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల అధ్యక్షత వహించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ట్రంప్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా న్యూయార్క్ ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారన్నారు. జొహ్రాన్ మమ్దానీ గెలుపు ట్రంప్-న్యూయార్క్ ప్రజల మధ్య పెద్ద శాంతియుత యుద్ధంగా అభివర్ణించారు. న్యూయార్క్ నగరంలోని లక్ష మంది పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా నిలబడతానని, వారిపై పన్నులు వేయడం ద్వారా వచ్చిన సంపదను సామాన్యుల సంక్షేమానికి వినియోగిస్తానని ఎన్నికల సందర్భంగా మమ్దాని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. సోషలిస్టు భావజాలానికి ప్రభావితం అయ్యానని సగర్వంగా ప్రకటించారన్నారు. ట్రంప్ శతవిధాల ప్రయత్నించినా మమ్దాని విజయాన్ని అడ్డుకోలేకపోయారని అన్నారు. ట్రంప్ చర్యల వల్ల అమెరికాతోపాటు ఇతర దేశాల్లో ప్రజలూ ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మామ్దాని గెలుపు ట్రంప్ దూకుడుకు బ్రేక్ పడ్డట్టు అయిందని చెప్పారు. న్యూయార్క్ నగర ప్రజలు పడుతున్న ఇబ్బందులు, కష్టనష్టాలను చూసిన మమ్దాని అక్కడి ప్రజలందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం, ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం, అద్దెలు పెంచనివ్వకుండా వంటి 20 రకాల అంశాలను తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చారని చెప్పారు. మమ్దాని గెలిస్తే న్యూయార్క్‌కు నిధులివ్వబోమని ట్రంప్ ప్రకటించినా అక్కడి ప్రజలు లెక్కచేయలేదన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడుతూ మమ్దాని గెలుపు ప్రపంచంలో ట్రంప్ దుర్మార్గాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు ఉత్సాహాన్ని స్తుందన్నారు. మన దేశ

4లో

గురుకులంలో మంత్రి తనిఖీ

ప్రజాశక్తి - అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలోని బాలికల గురుకుల పాఠశాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల స్థితిగతులను పరిశీలించిన ఆయన మౌలిక వసతులు కల్పించాలని, సమస్యలేమున్నా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలకు నాణ్యమైన బియ్యాన్ని అందిస్తున్నామని, వసతుల కల్పనలో రాజీపడడం లేదని చెప్పారు. తన దృష్టికి చిన్నచిన్న సమస్యలు వచ్చాయని, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. మంత్రి వెంట టిడిపి నాయకులు జానీ, భాష్యం జగదీష్, వెంకటేశ్వరరావు, రాజా ఉన్నారు.

పల్నాటి వీరారాధన ఉత్సవాలకు శ్రీకారం

ప్రజాశక్తి - కారంపూడి

పల్నాటి వీరరాధన ఉత్సవాలకు ఫీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ శ్రీకారం చుట్టారు. కార్తీకపౌర్ణమి నాడు కారంపూడిలోని వీర్లదేవాలయంలో పోతురాజుకు తరుణ్ చెన్నకేశవ 101 పోగులతో పడిగం కట్టి వీరారాధన ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు పల్నాటి వీరరాధన ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. ఇందుకు కారణం... పల్నాటి యుద్ధం రణక్షేత్రమైన కారంపూడిలో కార్తీక అమావాస్య నుండి ఐదు రోజుల పాటు జరిగాయని చరిత్ర చెపుతుండటమే. వీరులను స్మరించుకుంటూ చేసే ఉత్సవాలు రోమ్ తర్వాత కారంపూడిలోనే జరుగుతాయి. కార్యక్రమాన్ని పీఠం నిర్వాహకులు బొగ్గవరపు విజయ్‌కుమార్ నిర్వహించారు.

19, 20 తేదీల్లో మాచర్లలో జిఎంపిఎస్ జిల్లా మహాసభ

ప్రజాశక్తి - రెంటచింతల

మొంథా తుపాను వల్ల చనిపోయిన జీవాలకు రూ.10 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం (జిఎంపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకట్రావు డిమాండ్ చేశారు. సంఘం సమావేశం రెంటచింతలలోని ముత్యాలమ్మ గుడి వద్ద బోయిన సైదయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు. వెంకట్రావు మాట్లాడుతూ జీవాలకు పశు వైద్యశాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో పశు వైద్యశాల ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం పల్నాడు జిల్లా నాయకులు టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 19, 20 తేదీల్లో మాచర్లలో సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. నాగం వెంకటేశ్వర్లు, మున్నా కోటయ్య, గుండెబోయిన లింగయ్య, బోయినకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

9న ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు

- పల్నాడు బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ
- ఏర్పాట్లలో నిమగ్నమైన కమిటీ
- ఉపాధ్యాయుల నుండి విశేష స్పదన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రెండు తెలుగు రాష్ట్రాలలో విజయవంతంగా జరుగుతున్న బాలోత్సవం పిల్లల పండుగ కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్ర స్థాయిలో పల్నాడు బాలోత్సవాలకు రాష్ట్ర స్థాయిలో పల్నాడు ప్రథమ స్థానంలో నిలిచింది. ఇదే స్ఫూర్తితో పల్నాడు బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాలలో రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తున్నారు. పల్నాడు బాలోత్సవాల అధ్యక్షులు, ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ప్రణాళికలు సిద్ధం చేసి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే ఎమ్మెల్యేతోపాటు మాజీ ఎమ్మెల్యే, ఇతర ప్రముఖులను కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తరగతి గదులకే పరిమితం కాకుండా వారిలోని సృజనాత్మకతను వెలికి తీయడం, పిల్లలను అర్థం చేసుకునేలా తీర్చిదిద్దడం కోసం ఈ పోటీలు నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి ఆహ్వాన పంత్రం అందిస్తున్న నిర్వాహకులు

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, దాన్ని అధిగమించేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ ఆరోగ్యం కోసం వైద్యులు, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ఉపాధ్యాయులు వారిలోని కళలు ప్రదర్శనకు వేదికలు లేకపోవడం, ఉరుకుల పరుగుల జీవితంలో కళల ప్రదర్శనకు సమయం లేకపోవడం వంటి పరిస్థితుల దృష్ట్యా వారి కళానైపుణ్యం, సృజనాత్మకత అంతరించిపోతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ సాంస్కృతిక పోటీలకు సంబంధించి ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని, ఉపాధ్యాయుల నుండి విశేష స్పందన లభించిందని చెప్పారు. దూర ప్రాంతాల నుండి వచ్చే ఉపాధ్యాయులకు వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. శాస్త్రీయ నృత్యం, నాటికలు, దేశ భక్తి గీతాలు, బుర్ర కథలు, ముచ్చటగా మూడు నిమిషాలు, జానపద నృత్యం, ఏకపాత్రాభినయం, మైమ్, కోలాటం, పద్యాలు, కవితల పోటీలు ఉంటాయన్నారు. పోటీల నిర్వహణకు సహకరిస్తామని పోటీల గౌరవ సలహాదారు శ్రీకృష్ణ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కొల్లి బ్రహ్మయ్య తెలిపారు. మరిన్ని వివరాలకు 9866562260, 9949809821, 9390070555, 9848498714, 9866625339, 9966877574 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కమిటీ సభ్యులు కోరారు.

పర్యాటక రంగంలో హోమ్ స్టే విధానం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు, సామాన్య పర్యాటకులకు సైతం తక్కువ ఖర్చుతో నాణ్యమైన వసతిని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'హోమ్ స్టే' విధానాన్ని ప్రవేశపెట్టింది. స్థానిక ప్రజలతో కలిసి, సొంత ఇంట్లో ఉన్న అనుభూతిని పర్యాటకులకు కలిగించడమే ఈ విధానం యొక్క ప్రధాన ఉద్దేశమని పర్యాటక శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. చారిత్రక నిర్మాణాలు, దేవాలయాలు, బీచ్, గ్రామీణ, గిరిజన ప్రాంతాల వంటి వివిధ పర్యాటక రంగాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు మార్గదర్శకాలను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. హోమ్ స్టేలను ఏర్పాటు చేయాలనుకునే గృహ యజమానులకు పర్యాటక శాఖ కొన్ని ముఖ్యమైన మార్గదర్శకాలను జారీ చేసింది.`జమానులు తమ ఇంట్లో కనీసం ఒక గది నుంచి గరిష్టంగా 6 గదుల వరకు పర్యాటకులకు అద్దెకు ఇవ్వవచ్చని, యజమాని తప్పనిసరిగా ఆ ప్రాంగణంలోనే నివసిస్తూ ఉండాలని ఏసీ, టీవీ, ఇంటర్నెట్, ఫర్నీచర్ వంటి నాణ్యమైన వసతులతో పాటు, పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని పర్యాటకుల వివరాలు (గుర్తింపు కార్డులు, పాస్‌పోర్ట్) తప్పనిసరిగా నమోదు చేసి, తనిఖీలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. రిజిస్టర్ చేసుకున్న హోమ్ స్టే యజమానులకు ప్రభుత్వం తరఫున రాయితీలు, ప్రోత్సాహకాలు లభించనున్నాయి. హోమ్ స్టే, బెడ్, బ్రేక్ ఫాస్ట్ యజమానులకు విద్యుత్, నీటిపన్ను, ఇంటిపన్నుల్లో సాధారణ వినియోగదారులు చెల్లించే విధంగా పన్ను రాయితీని పర్యాటక శాఖ అందిస్తుంది. పర్యాటక రంగానికి 'పరిశ్రమ' హోదా కల్పించిన నేపథ్యంలో హోమ్ స్టేల ఏర్పాటుకు అనుమతులు ఇకపై వేగంగా లభిస్తాయని, రిసెప్షనిస్ట్, హౌస్ కీపింగ్ వంటి విభాగాల్లో వందలాది మందికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసక్తి గల గహ యజమానులు అధికారిక https://homestays.staging.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. గుర్తింపు, చిరునామా రుజువు, ఆస్తి యాజమాన్య పత్రాలు, స్థానిక అథారిటీ నుంచి నిరభ్యంతర పత్రం, ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్ ఉండాలని, మరిన్ని వివరాల కోసం ఆసక్తిగల యజమానులు పల్నాడు జిల్లా పర్యాటక శాఖ అధికారి వారిని 9121144078 నంబర్‌లో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

పత్తి రైతులు కంపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పత్తి మద్దతు ధర రూ.8110గా ప్రభుత్వం నిర్ణయించిందని సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటినేని శోభారాణి తెలిపారు. యార్డులో గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పత్తి పంటను సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా కొంటారని, రైతులు తమ పేర్లను రైతుసేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న రైతులు కంపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. నాణ్యమైన పత్తిని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగు రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, ఏడీ రవిబాబు, యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఎ.అమరేశ్వరరావు పాల్గొన్నారు.

వైసిపి యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా భవనం రవీందర్‌రెడ్డి

వైఎస్ జగన్‌ను కలిసి కృతజ్ఞతలు

ప్రజాశక్తి - నకరికల్లు

వైసిపి యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మండలంలోని దేచవరం గ్రామానికి చెందిన భవనం రవీందర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తెనపల్లి నియోజకవర్గంలో వైసిపి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకూ గుర్తింపు లభిస్తుందన్నారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి, మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి అధినేత జగన్ మోహన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



గుండెపల్లిలో మ్యాజిక్ డ్రెయిన్

ప్రజాశక్తి-ఈపూరు

ఉపాధి హామీ పనుల లక్ష్యాలను సాధించే దిశగా సిబ్బంది పని చేయాలని డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, ఉపాధి హామీ సిబ్బందితో గురువారం ఆయన సమీక్షించారు. జాబ్ కార్డుదారుల ఈకేవైసీ 100 శాతం పూర్తి చేయాలన్నారు. పి4 సర్వే పురోగతి సాధించేలా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గుండెపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన మ్యాజిక్ సైడ్ డ్రెయిన్ల నిర్మాణాన్ని పీడీ పరిశీలించారు. ఎంపిడిఒ ఎ.ఉమాదేవి పాల్గొన్నారు.

మీమీదే దేశ భవిష్యత్.. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి...

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక భావన (విక్టరీ) డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యాంటి డ్రగ్స్‌పై పోలీసులు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై వివరించారు. మాదకద్రవ్య రహిత సమాజానికి ప్రేరణ కల్పించారు. దేశ భవిష్యత్తు యువకుల పైనే ఉందని, మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉంటూ, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కళాశాల ప్రిన్సిపల్ పి.వేణుగోపాల్ కోరారు. కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ - కరెస్పాండెంట్ బద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రికవరీ చేసిన సెల్‌ఫోన్లు చూపుతున్న పోలీసులు

చోరీకి గురైన 11 సెల్‌ఫోన్‌లు రికవరీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట 1వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోరీకు గురైన 11 సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు సీఐ ఫిరోజ్ గురువారం తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్.పి బి.కృష్ణారావు ఆదేశాల మేరకు, ఇన్‌చార్జి డి.ఎస్.పి హనుమంతరావు పర్యవేక్షణలో తమ సిబ్బంది దొంగిలించిన ఫోన్లను గుర్తించి, యజమానులకు తిరిగి అందజేసే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సైబర్ మోసాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఫోన్ కోల్పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఫోన్లను రికవరీ చేయడంలో ఎస్సై వంశీకృష్ణ బృందం ఆధునిక టెక్నాలజీని వినియోగించి కీలక పాత్ర పోషించారన్నారు. ఈ సందర్భంగా సీఐ ఫిరోజ్ వారిని అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐ వంశీకృష్ణ, అరుణ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT DISPUTE No. 29/ 2020

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch, Rep by its Legal Manager/G.P.A.Holder .... Disputant.

Vs

Nandipati Purna Kumari and others .... Opponents

4.Attluri Prasanth Raju, S/o Salman Raj, Christian, aged 37 years, Employee, W/as Office Sub Ordinate, Primary Health Centre, Ongole, Prakasam(DT) and R/o Kamma palem, Ongole, Prakasam(DT).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.1,64,844/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 29th Day of Nov , 2025 at 10.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, this 25th day of October, 2025

DEPUTY REGISTRAR OF CHITS NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET, PALNADU DISTRICT DISPUTE No.09/2025

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD., Narasaraopet Branch, Rep by its Legal Manager/G.P.A.Holder ..Disputant.

VERSUS

Chintapalli Buran sahib and Others ... Opponents

2.Jampakhanala Shaik Nagoor Meeravali S/o Ismail Muslim, aged 40 years R/o D.No.22-104, Sattu Bazar, Opposite Water tank, Vinukonda, Palnanu(DT).522647

3.Narra Siva sankar Rao .S/o Krishna ,Hindhu age 37years ,R/o D.No 1-114.Amudalapalli, Amudalapalli(po), Nizampatnam, Guntur(DT). W/as Police Conistable at Guntur, Ps.No 3633, Guntur,Guntur (Dt).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.45,250/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 29th Day of Nov, 2025 at 10.30 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, this 25th day of October, 2025

DEPUTY REGISTRAR OF CHITS NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT DISPUTE No. 247/ 2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch, Rep by its Legal Manager/ G.P.A.Holder .. .. Disputant.

Vs

Gudubandi Anji Reddy and others ...Opponents

5. Obuladinne Venkata Kalyan, S/o Seetha Ramaiah, Hindu, aged 33 years, W/as points man, SC Railway, Narasaraopet and R/o Ramireddy pet, Narasaraopet, Palnadu.

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs. 7,30,880/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 29th Day of Nov , 2025 at 10.00 A.M. before the Sub Registrar office, Narasa raopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, this 25th day of October, 2025

DEPUTY REGISTRAR OF CHITS NARASARAOPET.

CHILAKALURIPET MUNICIPALITY

Roc.No:-370/Works/2022/E1 Date:06.11.2025

E-Procurement Notice

1. Number of Works: 43(New-5 & Recall-38) 2.Estimate Contract Value: 1,72,90,344/- 3. Name of Works: Laying of CC Road, Construction of CC drains and RCC ulverts, Providing BT patch works, Supply and delivery of Tractor cum trailor and trailors and various works in Chilakaluripet Municipality under 15th FC, BPS, SDRF & General funds 4.Bid Document down loading starting date:06-11-2025 11.00AM 5.Last date and time for receipt of Bids: 13-11-2025 04.00PM 6. Opening date and time: 13-11-2025 04.30PM 7.Name and Address of the Office: Sri P.Srihari babu, Commissioner,

Chilakaluripet Municipality, Chilakaluripet, Phone:08647-253994, 9849906585

For other details visit https:\tender.apeprocurement.gov.in

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALANADU DISTRICT DISPUTE No. 183 / 2023

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Narasaraopet Branch, Rep by its Legal Manager/G.P.A.Holder .... Disputant.

Vs

Kumbha Koteswara Rao anothers ..... Opponents

01.Kumbha Koteswara Rao .S/o Venkateswarlu, aged 43 yers,R/o.Rail way Querters,Near Rail Way Station.Narasaraopet ,Palnadu Dt . W/as ,Helper-II,Electrical Department,South Centaral Rail Way. Narasaraopet.

03. Kumbha Satish Babu S/o Ram Babu, Hindhu aged 37years, W/as. Electrical, Technical (Power), Sc RailWay, Guntur. R/o D.no. 8-19/1-270/a, Ambedkar Nagar, Poleramma Ammavari Gudi. 3rdline, Guntur.

04.Kumbha Suresh S/o Venkateswarlu. R/o.D.no .11-325, 4thLine,Telicom Nagar, Gorantala,Guntur, Guntur(Dt), C/o.D.No-11-325,Sriram RamEletrical & Civil Contractors, Panduranga Nagar, Nagaralu, Gorantla, Guntur(Dt).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.59,830/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 29th Day of Oct,2025 at 10.30 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, this 25th day of October, 2025

DEPUTY REGISTRAR OF CHITS NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT DISPUTE No. 142/ 2019

BETWEEN:
M/s. SHRIRAM CHITS Pvt LTD., Sattenapalli Branch, Rep by its Legal Manager/G.P.A.Holder ..... Disputant.

Vs

Kundeti lakshmi Narayana and others .... Opponents

01.Kundeti lakshmi Narayana S/o Seshaaiah, W/as Watchmen,MBTS Gov Polytecnic College, Nallapadu,Guntur(dt).R/o H.No-7-17-121/A,3rd line Srinagar,Guntur,Guntur(dt).

02. M Souri Reddy. S/o Prances Reddy, W/as Watchmen,MBTS Gov Polytecnic College, Nallapadu,Guntur(dt).R/o H.No-12-165/A, Challa Vari Plaem, Anki reddy palem, Guntur(dt).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs. 70,439/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 29th Day of Nov , 2025 at 10.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, this 25th day of October, 2025

DEPUTY REGISTRAR OF CHITS NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT DISPUTE No.177/2023

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD., Narasaraopet Branch, Rep by its Legal Manager/G.P.A.Holder ..Disputant.

VERSUS

Siddi Sarat Babu and Others ... Opponents

03.Shaik Nagur Meeravali.S/o Saida,Muslim aged 28years R/o.D.No.6655,Main Road, Sambha siva Colony, Jonnalagadda, Palnadu(Dt).

04.Manbadi Rambhupal Chowdary S/o Rama Rao aged 26years R/o.D.No.2-10,Main Road, near vinayaka Temple,Thurupu bazar, Bogarram, Kondayapalem, Palnadu(Dt).

05. Chittajallu Srinivasa Kumar S/o Krishna Rao aged 46years R/o.D.No.7B-4-4,Thurupu Vedhi,Eluru,west godavari(Dt).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.1,70,202/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 29th Day of Nov , 2025 at 10.30 A.M before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, this 25th day of October, 2025

DEPUTY REGISTRAR OF CHITS NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT DISPUTE No. 03/ 2025

BETWEEN:
M/s. SHRIRAM CHITS (India)Pvt LTD., Sattenapalli Branch, Rep by its Legal Manager/G.P.A.Holder . ... Disputant.

Vs

Katteboina Manikanteswara Rao and others ... Opponents

01.Katteboina Manikanteswara Rao S/o Srinivasa Rao, Hindu, aged 30 years, Business R/o.D.No.15-1- 1016, Nehru Nagar, 2nd line, 3rd Ward, Macherla, Palnadu(Dt).

04.Shaik Mahaboob Subhani. S/o Mastan, Muslim, aged 40 years R/o.D.No.27-1-4/24,Dariya Nagar, Opp; Ac College, Guntur W/as Conductor in APSRTC, Sattenapalli, Staff no.E729933 Palnadu(Dt).

05.P Krishna. S/o Chengaiah, Hindu, aged 36 years R/o.D.No.9-40,Padmavathi Nagar, T N Palem, Tirupati(Urban), Chittor, Pin 517507, W/as Conductor in APSRTC, Sattenapalli, Staff no E557178, Palnadu(Dt). , Vaddavalli, Sattenapalli. W/as Driver in APSRTC, Sattenapalli, Staff no E727823, Palnadu(Dt).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs. 7,81,361/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 29th Day of Nov , 2025 at 10.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, this 25th day of October, 2025

DEPUTY REGISTRAR OF CHITS NARASARAOPET.

బహిరంగ ప్రకటన

మా భాగస్వామ్యం తో స్థాపించిన సోలారాక్ టెక్నాలజీస్ Reg No89 of 2025 A.P కొన్ని వ్యక్తిగత కారణాల వలన మేము తేది 14-08-2025 న రాజీనామా చేసినాము. సోలారాక్ టెక్నాలజిస్ సంస్థ ద్వారా చేసే వ్యాపార లావాదేవీలకు మాకు ఎటువంటి సంబంధం లేదు అని తెలియజేస్తున్నాము. మా పేరు వాడుకొని ఎవరైనా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

ఇట్లు
గట్టుపల్లి పావని
కారుమూరి రాజేంద్ర ప్రసాద్

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT DISPUTE No. 191/ 2023

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Piduguralla Branch, Rep by its Legal Manager/ G.P.A.Holder .... Disputant.

Vs

Korrapati Mallikarjuna Yadav and others ..... Opponents

01.Korrapati Mallikarjuna Yadav, S/o Bala Saidulu, Hindu, aged 36 years, Business and R/o D.No.11- 3-128/1, 29th ward, Rama Talkies lane, Macherla, Guntur(DT).

2. Boina Somaiah, S/o Lingaiah, Hindu, aged 34 years, Employee, W/as Conductor, APSRTC, Macherla, Staff No.728959 and R/o H.No.15-1-183/2, Nehru Nagar, 1st lane, 2nd ward, Macherla, Guntur(DT).

3. Bhimavarapu Srinivasa Rao, S/o Appaiah, Hindu, aged 42 years, LIC agent and R/o H.No.4-9, Paluvai, Rentachintala, Paluvai, Guntur(DT).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.2,47,236/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 29th Day of Nov , 2025 at 10.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, this 25th day of October, 2025

DEPUTY REGISTRAR OF CHITS Narasaraopet.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT DISPUTE No. 240/ 2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (P) LTD., Sattenapalli Branch Rep by its Legal Manager/G.P.A.Holder ..... Disputant.

Vs

Shaik Adam Shafi and others ... Opponents

1. Shaik Adam Shafi, S/o Silar Saheb, Hindu, aged 50 years, Business and R/o D.No.1-11, Merikapudi, Guntur(DT).

2. Karra Venkata Srinivasa Rao, S/o Venkateswara Rao, Hindu, aged 41 years, Employee, W/as Lineman, APSPDCL, Sattenapalli, Guntur(DT) and R/o D.No.12-12-35/3, Prakash Nagar, Narasaraopet, Guntur(DT).3. Kandavalli Babu, S/o Mastan Rao, Hindu, aged 55 years, Employee, W/as SR Commercial clerk, NRT SC Railway, Narasaraopet and R/o D.No. 17-2-2/2, Christian palem, Narasaraopet, Guntur(DT).

4. Nagaraju Parandhama, S/o Nallamallappa, Hindu, aged 57 years, Employee, W/as Sr Commercial Clerk, NRT SC Railway, Narasaraopet and R/o D.No.43-129-14, Ajith Singh Nagar, Vijayawada.

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs. 3,33,009/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 29th Day of Nov , 2025 at 10.00 A.M. before the Sub Registrar office, Narasa raopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, this 25th day of October, 2025

DEPUTY REGISTRAR OF CHITS NARASARAOPET.

బహిరంగ ప్రకటన

యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా పేరు చాకిరి సామ్రాజ్యం, భర్త : ఏసయ్య, వయస్సు 54 సం॥లు, కూలి, గుండ్లపల్లి గ్రామం, నెకరికల్లు మండలం, పల్నాడుజిల్లా. నేను ది. 27-10-2025న సాయంత్రం గుండ్లపల్లి వెళ్లుటకు పిడుగురాళ్ళ ఆటోస్టాండు లో ఆటో ఎక్కాను. ఆటో బయలుదేరిన తర్వాత చూసుకుంటే నా ఆస్తి పత్రం డాక్యుమెంట్ నెంబర్ 2151/2022 తేది : 9-03-2022 కనిపించలేదు. కనుక ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు. **ఇట్లు**

చాకిరి సామ్రాజ్యం, భర్త : ఏసయ్య,
గుండ్లపల్లిగ్రామం, సెల్ : 965246731

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT DISPUTE No.245/2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD., Narasaraopet Branch, Rep by its Legal Manager/G.P.A.Holder .....Disputant.

VERSUS

Yenuganti Sreenivas and Others ...Opponents

1. Yenuganti Sreenivas, S/o venkateswarlu, Hindu, aged 21 years, Business and R/o 104-206/1, Gandhi Nagar, Lingamguntla, Narasaraopet.

2. Yenuganti Jyothi, W/o venkateswarlu , Hindu, aged 21 years, Business and R/o 104-206/1, Gandhi Nagar, Lingamguntla, Narasaraopet.

3. Yenuganti venkateswarlu, S/o Mala kondaiah, Hindu, aged 21 years, Business and R/o 104- 206/1, Gandhi Nagar, Lingamguntla, Narasaraopet.

4.Obuladinne V Kalyan, S/o Sitha Ramaiah, Hindu, aged 32 years, Employee, W/as Points Man, SC Railway, Narasaraopet and R/o D.No.11-12-1, Ramireddy pet, Narasaraopet, Guntur(DT).

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs.1,53,025/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 29th Day of Nov , 2025 at 10.30 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, this 25th day of October, 2025

DEPUTY REGISTRAR OF CHITS NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS (o/o DISTRICT REGISTRAR) AT NARASARAO PET , PALNADU DISTRICT DISPUTE No. 244/ 2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS Pvt LTD., Sattenapalli Branch, Rep by its Legal Manager/G.P.A.Holder ..... Disputant.

Vs

Gunturu Padmaja and others Opponents

1.Gunturu Padmaja, W/o Srinivasa Rao, Hindu, aged 49 years, Tailoring and boutique centre and R/o. D.No.25-17-313, Near anjaneya swami temple, srinivasa rao thota, 6th lane, Guntur.

2. Bejawada Suresh, S/o Brahmam, Hindu, aged 36 years, Venkat hair styles, D.NO.2-15-78, kota centre, Narasaraopet and R/o D.No.2-16-12/5, Kota street, Narasaraopet.

3.Damacharla Yugandhara Madana Mohan Rao, S/o Brahmanandam, Hindu, aged 34 years, Business and R/o D.No.7-3, Kavuru(PO) , Chilakaluripet(MD), Guntur(DT).

4. Shaik Nasreen Sulthana, D/o Mohammad Khaja, Muslim, aged 25 years, Business and R/o. D.No.3-9-16, DRMO office road, 2nd lane, Pattabhipuram, Guntur.

5.Gunturu Srinivasa Rao,S/o Lakshmi Narayana, Hindu, aged 55 years, Electrician and R/o D.No. 25- 17-313, Near anjaneya swami temple, srinivasa rao thota, 6th lane, Guntur.

Whereas the Plaintiff/ Disputant has instituted a claim or dispute against you for recovery of an amount of Rs. 1,29,805/- you are hereby Summoned to appear to this court in person or pleader on the 29th Day of Nov , 2025 at 10.00 A.M. before the Sub Registrar office, Narasaraopet to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence.Take the notice that, in default of your appearance on the day before mentioned the claim will be heard and determined in your absence.

Given under my hand and seal of the Registrar, this 25th day of October, 2025

DEPUTY REGISTRAR OF CHITS NARASARAOPET.

తోపుడు బండి అందజేత

ప్రజాశక్తి - మాచర్ల

టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ పుట్టినరోజు వేడుకలను మాచర్ల పట్టణంలో తెలుగు యువత మాజీ అధ్యక్షులు షేక్ మోసిన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగు యువత ఉపాధ్యక్షులు షేక్ రఫీ కూటమి నాయకులతో కలసి మోసిన్ కేక్ కట్ చేసి కొమ్మాలపాటి శ్రీధర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిరుపేదకు నాలుగు చక్రాల తోపుడు బండిని షేక్ మోసిన్ సహకారంతో అందజేశారు. నాయకులు చిరుమామిళ్ల గోపి, బచ్చు మధు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

బిసిలకు రక్షణ చట్టం అమలు చేయాలి

ప్రజాశక్తి-రొంపిచర్ల

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా బిసి రక్షణ చట్టం అమలు చేయాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు మండల కేంద్రమైన రొంపిచర్లలోని భగత్‌సింగ్ భవన్‌లో బిసి సంక్షేమ సంఘం కార్యవర్గం సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వచ్చే ఏడాది జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ నెలలో జరిగే గృహ గణనతో పాటు బిసిల కులగణన చేయాలన్నారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో అన్నదానం చేశారు. సంఘం మండల అధ్యక్షులు గాలి సాంబశివరావు, నాయకులు కె.నరసింహారావు, బాల మురళీకృష్ణ, రంగయ్య, తిరుమల వెంకట కృష్ణ, నాగరాజు, దేవళ్ల వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

సిఎం ప్రకటించినా చేనేతలకు దక్కని సాయం

(మొదటి పేజీ తరువాయి)

బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇస్తున్న 'నేతన్న నేస్తం' పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదని, బడ్జెట్‌లో చేనేతకు కేటాయింపులు కూడా లేవని అన్నారు. 200 యూనిట్లు ఉచిత కరెంటు అమలు జరగడం లేదని, చేనేతలకు రూ.25 వేలు ఇస్తామని సిఎం చంద్రబాబు ప్రకటించినా అదీ అమలు కావడం లేదని చెప్పారు. సహకార సంఘాలకు చెల్లించాల్సిన రూ.176 కోట్లను, సహకార సంఘాల వద్ద ఆప్కో కొనుగోలు చేసిన వస్త్రాలకు డబ్బును, త్రిఫ్ట్ ఫండు కింద చేనేత కార్మికులను ఇవ్వాల్సిన రూ.27 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్లులేని చేనేత కార్మికులకు 3 సెంట్ల స్థలంలో మగ్గం షెడ్డులో కూడిన ఇళ్లు నిర్మించాలని, చేనేతపై జిఎస్‌టిని పూర్తిగా రద్దు చేయాలని, చేనేత కార్మికుల ఇళ్లకోసం ఇచ్చిన రుణాలు రద్దు చేసి వారి ఇంటి పట్టా తిరిగివ్వాలని కోరారు. సహకార సంఘాల బకాయిలు రద్దు చేయాలన్నారు. మొంథా తుపాను సందర్భంగా మగ్గాల గుంతల్లో నీరు చేరి నష్టపోయి, పనులు కోల్పోయిన చేనేత కార్మికులకు రూ.25 వేల ఆర్థిక సహాయం చేయాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం గుంటూరు ఏడీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని చేనేత కార్మికులకు పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు సిహెచ్.సీతారామాంజనేయులు, ఆనందం బాబ్జి, బి.మోహన్‌రావు పాల్గొన్నారు.

పెట్టుబడిదారి గడ్డపై సోషలిస్టు విజయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయోజనాలను ట్రంప్ దగ్గర తాకట్టు పెడుతున్న ప్రధాని మోడీ ఇప్పటికైనా కళ్లు తెరవాలని, ట్రంప్‌ను నిలదీయాలని అన్నారు. సభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, జిల్లా నాయకులు డి.శివకుమారి, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఎన్.కృష్ణ, సిపిఐ సీనియర్ నాయకులు యు.రంగయ్య మాట్లాడారు. ఎస్.దుర్గాబాయ్, నాయకులు డి.సుబ్బారావు, సుభాస్ చంద్రబోస్, జి.బాలకృష్ణ, పి.మహేష్, పి.ప్రభాకర్, జి.సుసులోవ్, కె.శివదుర్గారావు, ఎం.హరిపోతురాజు, ఎ.వెంకటనారాయణ, పి.సూర్యప్రకాష్‌రావు, కె.నాగేశ్వరరావు, జి.ఉమశ్రీ, కె.సుధారాణి, ఐ.అరుణ, ఎ.వీరబ్రహ్మం, షేక్ మస్తాన్‌వలి, ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ట్రంప్ విధానాలకు చెంపపెట్టు

కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

జొహ్రాన్ మమ్దాని ఎన్నిక ట్రంప్ విధానాలకు చెంపపెట్టని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు అన్నారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొలనుకొండ జాతీయ రహదారి వద్ద ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన అభినందన కార్యక్రమం నిర్వహించారు. హరిబాబు మాట్లాడుతూ మమ్దానిని గెలిపించడం అటే సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించడమేనని అన్నారు. పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా న్యూయార్క్ ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రజాతంత్ర వాదులందరూ హర్షిస్తున్నారని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ కంపెనీలకు సాగిలపడి ట్రంపు విధానాలను బలపరుస్తున్నారని, భవిష్యత్తులో మోడీ విధానాలను కూడా దేశవ్యాప్తంగా యువత, రైతులు, మహిళలు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తారని, మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతారని అన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, నాయకులు వై.కేశవరావు, జె.శివశంకరరావు, డి.వెంకటరెడ్డి, కె.శివరామకృష్ణయ్య, అప్పలస్వామి, పి.కృష్ణ పాల్గొన్నారు.

నష్టం రూ.800 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని లెక్కగట్టారు. తుది అంచనాలలో ఈ నష్టం వివరాల నమోదులో 10 శాతం కంటే తక్కువ చూపారు.

శాఖల వారీగా నష్టాల వివరాలు :

జిల్లాలో మొత్తం 23 ఇళ్లు దెబ్బతిన్నాయి. 4227 కుటుంబాలను పునరావస కేంద్రాలకు తరలించారు. 4554 కుటుంబాలకు బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు సరఫరా చేశారు. పునరావస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి గరిష్ఠంగా రూ.3 వేలు, కనిష్ఠంగా రూ.వెయ్యి సాయం అందించారు. 10 గొర్రెలు, మేకలు, 4 గేదేలు మృతి చెందినట్లు గుర్తించారు. రహదారులు, భవనాల శాఖకు 20 ప్రధాన రహదారులల్లో 50 కిలో మీటర్ల మేరకు దెబ్బతిన్నాయి. మునిసిపల్ పట్టణాల్లో గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి, తెనాలి, పొన్నూరులో 452 వీధి లైట్లు దెబ్బతిన్నాయి. పట్టణ ప్రాంతాల్లో 17.08 కిలో మీటర్ల మేరకు రోడ్లు, 8 కల్వర్టులు దెబ్బతిన్నాయి.

తుపాను సందర్భంగా వచ్చిన వరద కారణంగా పెదనందిపాడులో నల్లమడ వాగు ఉధృతికి జలమయమైన పొలాలు (ఫైల్)

విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లింది. ఎల్‌టి కనెక్షన్లకు సంబంధించి 70 స్తంభాలు, 8.35 కిలో మీటర్ల విద్యుత్ వైర్లు దెబ్బతిన్నాయి. 11 కెవి సబ్ స్టేషన్ల పరిధిలో 55 స్తంభాలు, 33 కెవి సబ్ స్టేషన్ల పరిధిలో 12 ఫీడర్లు, 11 కెవి సబ్ స్టేషన్ల పరిధిలో 42 ఫీడర్లు, వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి 4 పిహెచ్‌సిలు దెబ్బతిన్నాయి. మైనర్ ఇరిగేషన్ పరిధిలో 15 చెరువులు, మేజర్ ఇరిగేషన్‌లో 131 చోట్ల కాల్వలకు గండ్లు పడ్డాయి.

రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, 8 శాతం తేమ శాతం నిబంధన మార్పు చేసి, 15 నుండి 18 శాతం వరకూ అనుమతిస్తే తుపానులో నష్టపోయిన రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. తుపాను వల్ల పాడైన పంటను కూడా రూ.8110 మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయనందుకు రాష్ట్ర ప్రభుత్వమే దీనికి పూర్తిగా బాధ్యత వహించి రైతులును నష్టం నుంచి బయటపడే విధంగా చేయాలని కోరారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో చర్చించి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. కౌలురైతులను కూడా గుర్తించి పంట పండించిన వారికే నష్టపరిహారం దక్కేలా చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు టి.సుధాకర్, ఐ.నాగేశ్వరరావు, కె.విఠల్‌రెడ్డి, బి.భద్రయ్య, జోషి పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ ఆబ్లిగెంట్ (లు) : 1) శ్రీమతి రామిశెట్టి లక్ష్మీ ప్రసన్న, (ఋణగ్రహీత), భర్త : సుబ్బారావు, డి.నెం. 08/12/02, కొండలరావుపేట, నర్సరావుపేట, గుంటూరు-522601. **2) శ్రీ రామిశెట్టి సుబ్బారావు,** (కోఅప్లికెంట్ / హామీదారు), తండ్రి : రామిశెట్టి జగన్నాధరావు, డి.నెం. 08/12/02, కొండలరావుపేట, నర్సరావుపేట, గుంటూరు-522601.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి రామిశెట్టి లక్ష్మీ ప్రసన్న గారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 04-08-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 18-05-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 04-08-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తినీ విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి :

ఆస్తి - 1 : నర్సారావుపేట మున్సిపల్ లిమిట్స్ ఏరియా, పాత వార్డు నెం. 4, కొత్త వార్డు నెం. 12, సర్వే నెంబర్లు డి.నెం. 322/డి, 322/డీ, 323/బిఎ, 322/వి వద్ద మొత్తం 2034.65 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము. **హద్దులు : తూర్పు :** శారదాంబ థియేటర్ ఆస్తి మరియు మిర్యాల వెంకటేశ్వర్లు కుమారుని ఆస్తి, **దక్షిణం :** 40 అ॥ వెడల్పు మున్సిపల్ బజారు, **పడమర :** మున్సిపల్ బజారు, **ఉత్తరం :** దావల సవమ్మ మరియు ఇతరుల ఆస్తి, **మరలా తూర్పు :** సాయి సుధ కన్‌స్ట్రక్షన్స్‌కి చెందిన బఫర్ జోన్, **మరలా ఉత్తరం :** సాయి సుధ కన్‌స్ట్రక్షన్స్‌కి చెందిన బఫర్ జోన్. ఎపి-522601, పల్నాడు జిల్లా, నర్సరావుపేట టౌన్, కంభంపాలెం, ప్రకాశ్ నగర్ వద్ద మొత్తం విస్తీర్ణంలోని ఆస్తి నందు అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 48.08 చ॥గ॥ల ఆస్తితో పాటు అందలి నిర్మించిన అపార్ట్‌మెంట్స్ నందు ఫ్లాట్ నెం. 306కి చెందిన 3 బిహెచ్‌కె రెసిడెన్షియల్ ఫ్లాట్ శ్రీమతి రామిశెట్టి లక్ష్మీ ప్రసన్న గారి పేరున ఉన్నది. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** గ్రౌండ్ నందు ఖాళీ స్థలము, **దక్షిణం :** గ్రౌండ్ నందు ఖాళీ స్థలము, **పడమర :** గ్రౌండ్ నందు ఖాళీ స్థలము ఈ ఫ్లాట్‌కి మరియు ఫ్లాట్ నెం. 305కి, **ఉత్తరం :** కామన్ కారిడార్. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2937/2013, తేది : 20-03-2013. కోఆర్డినేట్స్ : 16.231171, 80.051778.

తేది : 31-10-2025 — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు
వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:

ఋణగ్రహీత: మెస్సర్స్ లత ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీమతి వెదురుపాక పుష్ప చంద్రిక, డోర్ నెం. 8-57, పెనుమాక గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501. **తనఖాదారులు మరియు హామీదారులు: 1. శ్రీమతి వెదురుపాక పుష్ప చంద్రిక,** డోర్ నెం. 8-57, పెనుమాక గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501. **2. శ్రీ మోటూరు రవి కుమార్ (హామీదారు),** తండ్రి: ఎం. సత్యనారాయణ, డి.నెం. 54-14/1, పి.నెం. 9, రోడ్ నెం. 11/ఎ, భారతి నగర్, విజయవాడ-522008.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీమతి వెదురుపాక పుష్ప చంద్రిక కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 09-05-2019** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 17-10-2025**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

ఆస్తి: గుంటూరు జిల్లా, అచ్చంపేట మండలం, చిగురుపాడు గ్రామం మరియు పంచాయతీలో ఉన్న ప్లాట్ నెం. 14, 51, 52, 63, మరియు 91, ఎల్.పి. నెం. 8/2016/జి.ఎన్.టి, పాత ఆర్.ఎస్ నెం. 5-సి1డి, సబ్-డివిజన్ తర్వాత డి. నెం. 5-సి1డి1, 5-సి1డి2ఎ, 5-సి1డి2బి1లో మొత్తం 1125.12 చదరపు గజాల ఇంటి స్థలము. నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఉన్న ఈ ప్లాట్లు ఈ క్రింది హద్దుల లోపల ఉన్నాయి.

1వ ఐటమ్: ప్లాట్ నెం. 14, 244.44 చదరపు గజాలు విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 15 - 44 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 13 - 50 అడుగులు, **పడమర:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 44 అడుగులు, **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు -50 అడుగులు.

2వ ఐటమ్: ప్లాట్ నెం. 51, 183.33 చదరపు గజాలు విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 64 -33 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 50 - 50 అడుగులు, **పడమర:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 33 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 52 - 50 అడుగులు.

3వ ఐటమ్: ప్లాట్ నెం. 52, 244.44 చదరపు గజాలు విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 63 - 44 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 51 - 50 అడుగులు, **పడమర:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 44 అడుగులు, **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 50 అడుగులు.

4వ ఐటమ్: ప్లాట్ నెం. 63, 244.44 చదరపు గజాలు విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 44 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 64 - 50 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 52 - 44 అడుగులు, **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 50 అడుగులు.

5వ ఐటమ్: ప్లాట్ నెం. 91, 208.47 చదరపు గజాలు విస్తీర్ణం. **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు - 33.05 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం. 92 - 53.10 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం. 72 - 33 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 90 - 59.02 అడుగులు.

తేది: 24.10.2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

విద్యార్థులు కృషితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

ఎన్.ఎం.ఎం.ఎస్ మెంటల్ ఎబిలిటీ పుస్తకావిష్కరణ సభలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - పెదనందిపాడు

నాట్స్ వారి సహకారంతో అందించిన ఎన్.ఎం.ఎం.ఎస్. మెంటల్ ఎబిలిటీ పుస్తకం ద్వారా విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో అర్హత పరీక్ష సాధించాలని పూర్వ ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు విద్యార్థులను కోరారు. గురువారం పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో నాట్స్ వారి సహకారంతో లక్ష్మణరావు ఆధ్వర్యంలో ముద్రింపబడిన ఎన్.ఎం.ఎం.ఎస్ .మెంటల్ ఎబిలిటీ పుస్తకాల ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షత వహించారు. ముందుగా పుస్తకాలను నాట్స్ పూర్వ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి తల్లిదండ్రులు నూతి సుబ్బారావు, నూతి లక్ష్మీదేవి ఆవిష్కరించారు. లక్ష్మణరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నాట్స్ చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, నాట్స్ అధ్యక్షులు శ్రీ కాంత్ మందాడి ఈ పుస్తకాలను ముద్రించడానికి ఎనలేని సహకారం అందించారని, వారికి అందుకు కృషి చేసిన నాట్స్ పూర్వ అధ్యక్షులు నూతి బాపయ్య చౌదరి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్ష వ్రాసేందుకు అర్హులని అన్నారు. ఈ పుస్తకాన్ని తయారు చేసి దాతల సహకారంతో కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఈ పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందించినట్లు తెలిపారు. ఈ పరీక్షలో అర్హత సాధిస్తే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం వరకు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున ప్రభుత్వం స్కాలర్ షిప్ అందిస్తుందని తెలిపారు. అందువలన కష్టపడి చదివి అర్హత సాధించి తల్లిదండ్రులకు అండగా నిలవాలని కోరారు. లాజిక్‌ని అర్థం చేసుకుని, తెలివితేటలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులను కోరారు. ఒకరోజు పెదనందిపాడు, కాకుమాను మండలాల లో ఎన్.ఎమ్.ఎమ్.ఎస్.పరీక్ష వ్రాస్తున్న విధ్యార్థులకు ఓరియెంటేషన్ క్లాసులు నిర్వహిస్తే ఉపయోగకరంగా ఉంటుందని, అందుకు ఏర్పాట్లు చేయాలని మండల విధ్యాశాఖాధికారులను కోరారు. డిశంబరు చివరిలో పెదనందిపాడులో పెదనందిపాడు, కాకుమాను మండలాలకు కలిపి బాలోత్సవం నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. సభలో ప్రముఖ పారిశ్రామిక వేత్త దాసరి శేషగిరిరావు, అర్వపల్లి కృష్ణ మూర్తి, ముద్దన రాఘవయ్య, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు, మండల విధ్యాశాఖాధికారులు కె.ఎఫ్.కెనడీ, పోపూరి జాకబ్, కాకుమాను నాగేశ్వరరావు మాట్లాడారు. అనంతరం విధ్యార్థినీ విధ్యార్థులుకు ఎన్.ఎమ్.ఎమ్.ఎస్.పుస్తకాలను పంపిణీ చేశారు. సభలో మాజీ ఎం.పి.పి.నర్రా బాలకృష్ణ, స్తానిక పి.ఎ.ఎస్.కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య, రిటైర్డ్ టీచర్ మక్కెన జవహర్ రాణి, ఎస్.టి.యు.నాయకులు గేరా మోహనరావు, విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ జంపని రామారావు, బాధ్యులు ముద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకట సుబ్బారావు, షేక్ షమ్మి, మర్రి లక్ష్మి, అన్నల దాసు ఆశీర్వాదం, పసుపులేటి శేషగిరిరావు, చెన్నుపాటి సురేంద్ర, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

స్టడీమెటీరియల్ అందుకున్న విద్యార్థులతో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, తదితరులు

వాట్సాప్ సందేశానికి స్పందించిన తహశీల్దార్

ఆశ్రమానికి ప్రమాదకర స్థితిలో ఉన్న వృద్ధురాలి తరలింపు

ప్రజాశక్తి - తెనాలి

ఎండనక వాననక అగచాట్లు పడుతూ కాలం వెళ్ళదీస్తున్న వృద్ధురాలి పట్ల తహశీల్దార్ మానవతా దృక్పథంతో స్పందించారు. దాదాపు 7 నెలలుగా రోడ్డు పక్కన జీవనం సాగిస్తున్న వృద్ధురాలి గురించి వాట్సాప్‌లో సందేశం అందుకున్న మేరకు ఘటనాస్థలికి చేరుకున్నారు. దాదాపు మూడు గంటల పాటు శ్రమించి ఆమెను ఆశ్రమానికి తరలించారు. వివరాలను పరిశీలిస్తే పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం సమీపంలో ఓ వృద్ధురాలు దాదాపు 7 నెలలుగా రోడ్డు వెంట ఉంటుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుపాను వాతావరణంలో కూడా ఆమె అలానే కాలం వెళ్ళదీసింది. స్థానికులు ఎవరో ఒకరు స్పందించి ఆహారం అందిస్తే మినహా పొట్ట నిండే అవకాశం లేదు. రెండు కాలువల మధ్య ఉన్న కట్ట కావడంతో పాములు, ఇతర జలచరాల సంచారం కూడా అధికమే. ఆమె పరిస్థితిపై బుధవారం వాట్సాప్‌లో సమాచారం అందుకున్న తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ ఆమె వద్దకు చేరుకున్నారు. రాత్రి 7 గంటల నుంచి 10 గటల వరకు అక్కడే ఉండి, ఆమెతో మాట్లాడారు. బలహీనంగా ఉన్న ఆమెకు ముందు ఆహారాన్ని సమకూర్చారు. వివరాలు చెప్పడంలో ఆమె తడబడటం, సరైన స్పందన లేకపోవడంతో మానసిక ఆరోగ్యం కూడా సరిలేదని గమనించారు. పొన్నూరుకు చెందిన గోపాలస్వామి ఆశ్రమం నిర్వాహకులకు సమాచారం అందించారు. గుంటూరు నుంచి అంబులెన్స్ పిలిపించి, స్థానికుల సాయంతో ఆమెను అంబులెన్స్ లో ఆశ్రమానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా సరిలేదని, పొన్నూరు ఆశ్రమంలో ముందు చికిత్స, తదుపరి పోషణ కూడా ఉంటుందని చెప్పారు. స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి ఆమె వివరాల కోసం ఆరా తీయనున్నట్లు చెప్పారు. ఆమె సమాచారం తెలిస్తే కుటుంబ సభ్యుల వద్దకు చేర్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. తహశీల్దార్ చొరవను పలువురు స్థానికులు అభినందించారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ

ఎస్ఆర్ఎం యాజమాన్యం, ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాజధాని అమరావతి లోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మెస్‌లో విద్యార్థులకు నాణ్యతలేని, అపరి శుభ్రమైన ఆహారాన్ని పెడుతు విద్యార్థుల ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్న యూనివర్సిటీ యాజమాన్యం, ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని కోరారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో విద్యార్థులు ఎకామిడేషన్, మెస్ ఫీజుల నిమిత్తం రెండు లక్షల రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ వారికి సురక్షితం గాని, నాణ్యతలేని ఆహారం పెట్టడం యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. నాణ్యత లేని ఆహారం పెడుతూ, విద్యార్థులను అనారోగ్యాలు పాలు చేస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఏజెన్సీ పై, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ యాజమాన్యంపై తక్షణం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో విట్ యూనివర్సిటీలో ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలలో అపరిశుభ్రమైన ఆహారం విద్యార్థులకు పెట్టడంతో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారని అన్నారు. మరల గత మూడు రోజుల నుండి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నాణ్యత లేని ఆహారం పెడుతున్నారంటూ విద్యార్థులు ఆందోళన కు దిగటం, అనారోగ్యాల పాలైన వందలాది మంది విద్యార్థులు ఆసుపత్రుల పాలవటం యూనివర్సిటీ యాజమాన్యాల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. రాజధాని అమరావతిలో ప్రభుత్వం 171,296 జీవో ల ద్వారా గతంలో అతి తక్కువ ధరకు విట్, ఎస్ఆర్ఎం , యూనివర్సిటీలకు 200 ఎకరాలు భూమిని కేటాయించిందని అన్నారు. ప్రభుత్వం నుండి భూములు యూనివర్సిటీ యాజమాన్యాలు అతి తక్కువ ధరకు తీసుకొని ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలు రాజధానిలో నెలకొల్పుతామని చెప్పి ఆ భూములు ఇచ్చిన రైతుల పిల్లల కు సైతం ఎటువంటి రాయితీలు ఇవ్వకుండా వారివద్ద నుండి కూడా లక్షలాది రూపాయలు ఫీజుల రూపేనా వసూలు చేస్తున్న యూనివర్సిటీల యాజమాన్యం పై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ యాజమాన్యం ఇంకో అడుగు ముందుకేసి రాజధాని ప్రాంతంలో ఉన్న విద్యార్థులు సైతం హాస్టల్లో నే ఉండి మెస్ ఫీజులు చెల్లించాలంటూ ఇటీవల ఒత్తిడి చేశారని అన్నారు. పూలింగ్ చట్టంలో ఉన్న విధంగా రాజధానిలో నిర్మించిన యూనివర్సిటీలలో రాజధాని ప్రాంత విద్యార్థులకు రాయితీలు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కి రాజధాని లోని విద్యార్థుల నుండి కూడా లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న యూనివర్సిటీ యాజమాన్యంపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రవి ప్రశ్నించారు.ఇప్పటికైనా యూనివర్సిటీ యాజమాన్యాలు విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య ,భద్రత సూత్రాలను పాటించాలని, విద్యార్థుల అభిప్రాయాలకు అనుగుణంగా మార్పులను చేపట్టాలని, పోషక విలువలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని రవి డిమాండ్ చేశారు.

గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో

నేడు 'పెట్టుబడిదారీ విధానం-భవిష్యత్తు' సభ

ప్రజాశక్తి -తాడికొండ

పెట్టుబడి దారి విధానం భవిష్యత్తు అనే అంశంపై శుక్రవారం గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి చంద్ర భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. సోవియట్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సభలో ముఖ్య వక్తగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు పాల్గొని మాట్లాడుతారని తెలిపారు. కావున మండలంలోని ప్రజలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.

టోల్గేట్ వద్ద ప్రైవేట్ బస్సులు తనిఖీ

నిబంధనలు ఉల్లంఘించిన బస్సులపై కఠిన చర్యలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

గుంటూరు జిల్లా యస్.పి. వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు కాజా టోల్గేట్ వద్ద ప్రైవేట్ టూరిస్ట్ బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను మంగళగిరి నార్త్ డి.ఎస్.పి. సి.హెచ్. మురళికృష్ణ, సి.ఐ. వీరస్వామి పర్యవేక్షణలో, ఎస్.ఐ. రవీంద్ర నాయక్, ఎస్.ఐ. సి.హెచ్. అపర్ణ నేతృత్వంలో నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బ్రేక్ ఇన్స్పెక్టర్ ఉషా కిరణ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ బస్సుల డ్రైవర్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జరిపి, వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, ఫిట్నెస్ సర్టిఫికేట్లు వంటి వివరాలను పరిశీలించారు. సీఐ వీరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని, ప్రయాణికుల భద్రత కోసం అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తనిఖీల్లో సి.ఐ. వీరస్వామి, ఎస్.ఐ. రవీంద్ర నాయక్, ఎస్.ఐ. సి.హెచ్. అపర్ణ, హెడ్ కానిస్టేబుల్ జాకిర్ హుసేన్, పిసి మల్లేశ్వరరావు తదితర పోలీసులు పాల్గొన్నారు.

హోటళ్లలో అధికారుల తనిఖీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో నేడు ఫుడ్ సేఫ్టీ అధికారులు మూడు టీంలుగా ఏర్పడి గురువారం హోటల్స్ పై విస్తృత తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళగిరిలోని పలు హోటళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మూడు టీములుగా ఏర్పడి తనిఖీలు చేసినట్లుగా తెలిపారు. తనిఖీలలో భాగంగా పలు హోటళ్ల లో నిల్వ ఉన్న మాంసాహారాలను గుర్తించామని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా హోటల్ యాజమాన్యాలకు పలు ఆదేశాలను ఇచ్చినట్లుగా తెలిపారు. అధిక కలర్ కోటింగులున్నటువంటి మాంసాహారాలను ఆఫ్ బాయిల్ చేసిన మాంసాహారాలను అదేవిధంగా ఫ్రిజ్ లలో మాంసాహారాలను నిల్వ చేయకూడదని నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందజేయాలని హోటల్ యజమానులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు ఈ అధిక కలర్ కోటింగ్ లు ఉన్నటువంటి ఆహార పదార్థాలను కొనుగోలు చేయవద్దని వాటి ద్వారా అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలకు ఆహార భద్రత లో ఎటువంటి లోపాలు ఉన్న ధైర్యంగా ఫుడ్ సేఫ్టీ అధికారులకు తెలియజేయాలని కోరారు.

పేదలకు నాణ్యమైన ఆహారం పంపిణీ చేయాలి

- నాణ్యత, శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి
- అన్నా క్యాంటీన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పేదల కార్మికుల కడుపు నింపేందుకు ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ల ద్వారా అందించే ఆహారం తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సూచించారు. బుధవారం పట్టణంలోని 3 అన్నా క్యాంటీన్ లను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. క్యాంటీన్ నిర్వహణ, పరిసరాల శుభ్రతను పరిశీలించి

అన్నా క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

సిబ్బందికి సూచనలు చేశారు. పేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్ల నిర్వహణ తీరు మెరుగుపరచేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్నా క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారిని నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అన్నా క్యాంటీన్లు పేదలకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించడంలో కీలక పాత్ర పోషిస్తు న్నాయన్నారు. ఈ క్యాంటీన్లలో అల్పాహారం నాణ్యత, శుభ్రత, సేవా వేగం మరింత మెరుగుపడాలని క్యాంటీన్‌లో ఆహ్లాద వాతావ రణం నెలకొల్పాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఉద్యోగస్తులతో మాట్లాడుతూ ఆహారం తాజాగా, ఆరోగ్యకరంగా ఉండాల న్నారు. ఎమ్మెల్యే క్యాంటీన్‌లో పరిశీలించి ఆహారం తీసుకోవడంతో అక్కడ ఆహారం తీసుకుంటున్న సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

చెకుముకి పోటీల్లో యడ్లపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - యడ్లపాడు

జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో యడ్లపాడు జడ్పీ హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. చిలకలూరిపేట నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పోటీలలో వకృత్వంలో 9వ తరగతి విద్యార్థులు కె.శాంతి ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకోగా, క్విజ్ విభాగంలో వి.నవీన, కె.హాసన, వి.లాస్య టీం తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు.

గెలుపొందిన విద్యార్థులతో హెచ్‌ఎం విజయభారతి, ఉపాధ్యాయులు

మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి కె.యాకోబు, 9వ తరగతి విద్యార్థులు పి.జ్యోతి, షేక్. ఆసియా టీం ద్వితీయ బహుమతిని సాధించారు. దీంతో ఆయా విజేతలతో పాటు వీరికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు భాస్కర్, మహేష్‌ను పాఠశాల హెచ్‌ఎం విజయభారతి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం విజయభారతి మాట్లాడుతూ భవిష్యత్‌లో మరింత ఎక్కువ మంది విద్యార్థులు పోటీలలో పాల్గొంటూ వివిధ స్థాయిలలో మంచి బహుమతులతో పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

పాల ఉత్పత్తి దారుల కుటుంబాలకు అండగా సంగం డెయిరీ

లబ్ధిదారునికి బీమాచెక్కు అందజేస్తున్న మేనేజర్ నరేష్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి చేస్తూనే ఉత్పత్తిదారుల కుటుంబాలకు సంగం డెయిరీ అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని జోనల్ మేనేజర్ కె.నరేంద్ర బాబు అన్నారు. నరసరావుపేట చిల్లింగ్ సెంటర్ పరిధిలో కేతిముక్కల అగ్రహారం గ్రామంలో ప్రత్తిపాటి లింగారావు పాల సెంటర్‌లో ఉత్పత్తి దారుడు యాసరపు పెద్ద పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా సంగం డెయిరీ ఏర్పాటు చేసిన బీమా ద్వారా ఆయన భార్య నామిని యాసరపు సుబ్బులుకు రూ. 50 వేల చెక్కు, మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేల నగదు గురువారం అందజేశారు. నరేష్ బాబు మాట్లాడుతూ సంగం డెయిరీ ఆధ్వర్యంలో డివిసి హాస్పిటల్ లో ఉత్పత్తి దారులకు వారి కుటుంబ సభ్యులకు 50 శాతం రాయితీపై మెరుగైన వైద్య సేవలు, ప్రోత్సాహక బహుమతులు, పశువులకు 40 శాతం రాయితీపై భీమా, కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు మందులు రాయితీపై అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాలత్పత్తిదారులు, పాలకేంద్రం అధ్యక్షులు, సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ప్రారంభం ఎప్పుడు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి మున్సిపల్ కార్యాలయం ఎప్పుడు ప్రారంభిస్తారు తెలపాలని వైసీపీ కౌన్సిలర్లు అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న సమస్యలపై వెంటనే పరిష్కరించాలని కోరారు 8,9 వార్డుల్లో డ్రైనేజీ అధ్వానంగా ఉందని, జానపద రోడ్డులో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనుల ద్వారా సర్వీస్ రోడ్డు మట్టితో వేయడంతో వర్షం కారణంగా తరచూ కాలినడక నడిచేవారికి ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారికి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగివుండాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-ముప్పాళ్ల

సైబర్ నేరాలపై అవగాహన కలిగివుండి అప్రమత్తంగా ఉండాలని ముప్పాళ్ల ఎస్ఐ వి.సోమేశ్వరరావు అన్నారు. మండలంలోని మాదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుర్వినియోగం పట్ల అప్రమత్తత అవసరమన్నారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా అపరిచిత వ్యక్తులు సైబర్ నేరాలకు పాల్పడి మన యొక్క వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించడంతో పాటు బ్యాంకు లావాదేవీలు వివరాలు తీసుకుని నగదును కాజేస్తున్నారన్నారు. అదేవిధంగా గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఎటువంటి

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సోమేశ్వరరావు

అనుచిత పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసు అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మున్సిపాలిటీలో రూ.62 లక్షలతో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. స్థానిక 11వ వార్డు సిబిఐటి స్కూల్ లైన్‌లో పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పుడా) గ్రాంటు 25 లక్షలు, బీపీఎస్-ఎల్‌ఆర్‌ఎస్ గ్రాంటు 30 లక్షలతో కలిపి మొత్తం రూ.55 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్యూయల్ డ్రైనేజీ వ్యవస్థకు శంకుస్థాపన చేశారు. 15వ వార్డు కొండలరావుపేటలో మున్సిపల్ జనరల్ ఫండ్‌తో రూ 7 లక్షల నిధులతో నిర్మించిన 400 మీటర్ల సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత రావు, డిఈ షేక్. మహమ్మద్ రఫీక్, టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మాట్లాడుతున్న ఎంపీపీ

దోమల నియంత్రణకు గ్రామాల్లో ఫాగింగ్ చేయించాలని ఎంపీపీ యలవర్తిపాటి షేక్ జైబున్ బీ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం గురువారం జరిగింది. జైబున్‌బీ మాట్లాడుతూ చలికాలం నేపథ్యంలో ఫ్లూ, వైరస్‌ల బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్‌ల సహకారంతో దోమల నియంత్రణకు గ్రామాల్లో ఫాగింగ్ చేయించాలని కోరారు. ఎంపీడీవో బండి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొత్తం 19 మంది ఎంపీటీసీ లకు గాను 17 మంది సమావేశానికి హాజరయ్యారన్నారు. సర్పంచ్‌ల సహకారంతో పంచాయతీ కార్యదర్శులు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు.. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఎంపిడిఓటీ సుధారాణి మాట్లాడుతూ మండలం లోని 25 గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌ల సహకారం తో ప్రత్యేక పరిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. పీఆర్ వన్ యాప్‌లో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పెండింగ్ లేకుండా సమయానికి అన్ని పారిశుధ్య పనుల వివరాలను అప్లోడ్ చేయాలని కోరారు. తాగు నీరు, పారిశు ధ్యం, మురుగు నీటి పారుదల వంటి ప్రాథమిక మరియు కీలక అంశాల పట్ల పూర్తి బాధ్యత గా కార్యదర్శులు వ్యవహరించాలని సూచించారు ఇంటి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు విజ్ఞప్తి చేశారు. కార్యమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపిటీసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - యడ్లపాడు

వ్యక్తిగత పరిశుభ్రత, మంచి అలవాట్లపై విద్యార్థులకు నరేంద్ర సువర్ణ కుమారి పౌండేషన్ అధ్యక్షురాలు గురువారం అవగాహన కల్పించారు. గోపాలపురం ఎంపిపిఎస్, ఎంపియుపిఎస్ చెంఘీస్ ఖాన్ పేట. ఫీడ్ బ్యాక్ చురుగ్గా సమాధానాలు చెప్పిన వారికి పెన్నులు, బలపాలు బహుమతులు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, ఫౌండేషన్ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షుడు ఎందేటి ప్రసాదరావు పాల్గొన్నారు. దింతరపాడు ఎంపిపిఎస్, తిమ్మాపురం ఎంపిపిఎస్ (హెచ్‌డబ్ల్యూ)లో చెవి, ముక్కు, గొంతు, దంతాల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఫీడ్ బ్యాక్ చురుగ్గా సమాధానాలు చెప్పిన వారికి పెన్నులు బలపాలు బహుమతులు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో టీచర్స్, ఫౌండేషన్ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షుడు ఎందేటి ప్రసాదరావు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే చదలవాడ

ఘనంగా కొమ్మాలపాటి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని కేక్ కట్ చేసి, శు భాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొమ్మాలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలో టిడిపి రోజు రోజుకు బలోపేతం అవుతుందని, ప్రతి ఒక్కరిని కలుపుకుపోయే గొప్ప స్వభావం వ్యక్తి కొమ్మాలపాటి అని కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి డాక్టర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, టిడిపి నాయకులు కపలవాయి విజయ్ కుమార్, పట్టిన టిడిపి అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ, యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, నాయకులు గుత్తా అంకమ్మ చౌదరి, రాపర్ల జగ్గారావు, కొట్టా కిరణ్, వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి

సేంద్రీయ పద్ధతితో భూసారం పెరుగుతుంది

ప్రజాశక్తి-ముప్పాళ్ల

పచ్చిరొట్ట పైర్లు, పంట అవశేషాలను కాల్చకుండా కుళ్లబెట్టి సేంద్రీయ పద్ధతితో భూసారం పెరిగి భూమి ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా వ్యవసాయ శిక్షణ కేంద్రం అధికారి ఎం.అరుణ అన్నారు. మండలంలోని మాదల గ్రామంలో గ్రామ సచివాలయంలో భూమి ఆరోగ్యంపై రైతులకు భూమి ఆరోగ్యం, భూసారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అరుణ మాట్లాడుతూ జీవన ఎరువులు వాడకం వలన రసాయన ఎరువుల వాడకం 20శాతం తగ్గుతుందన్నారు. ఈ సందర్భంగా పత్తి కొనుగోలు పట్ల రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీధర్ రెడ్డి,జిల్లా శిక్షణ కేంద్రం విస్తరణాధికారి కరీమున్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు నీలిమ, రైతులు పాల్గొన్నారు.

లక్ష్యం నిర్ధేశించుకుని ముందుకు సాగాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

విద్యార్థినీ విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని ముందుకు సాగాలని లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ప్రతినిధి అన్నపరెడ్డి కోటిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదో తరగతి విద్యార్థినే విద్యార్థులకుకెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఎదుర్కొనే చాలెంజర్స్, పనిని లక్ష్యంగా తీసుకొని పనిచేస్తూ ఎదగాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా, వ్యక్తిగత నమ్మకాలతోనూ, లక్ష్యాలను సాధించుకునే దిశగా చిన్నతనం నుండే బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఏ పనినైనా ఇష్టపడి, కష్టపడి సాధించుకోవాలని, దిశ నిర్దేశం చేశారు. విద్యార్థులు తమలో దాగివున్న నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై పారిశుధ్య కార్మికులకు శిక్షణ

ప్రజాశక్తి - మంగళగిరి

పారిశుద్ధ్య కార్మికులకు వారూ పనిచేసే, సమయంలో ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలి ఆరోగ్య పరంగా, వ్యర్థాలను ఏ విధంగా వేరు చేయాలి, నగరాన్నిశుభ్రం చేసేసమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివిధమైన అంశాలపై స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం సాహస, వాష్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో మంగళగిరి కార్పొరేషన్ కౌన్సిల్ హాల్లో శిక్షణ జరిగింది.ఈ ఈ సందర్భంగా కమిషనర్ ఆలీం భాష మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు పనిచేసే సమయంలో జాగ్రత్త వహించాలని తెలిపారు. పనిచేసే సమయంలో వారికి కావాల్సిన పరికరాలను అందచేస్తా మని చెప్పారు. హెల్త్ క్యాంపులు ఉపయోగించు కొని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేశారు నగరానికి స్వచ్ఛ ర్యాంకు వచ్చినందుకు కార్మికులందర్నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ కె.శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాస్‌రావు, అర్జున్ ప్రసాద్, సిబి కోఆర్డినేటర్ విజయ్, ఐ ఈ సి కోఆర్డినేటర్ శంకర్, ట్రైనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ అలీం బాషా

ప్రజలకు విశేష సేవలందిస్తున్న ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్

ప్రజాశక్తి - మంగళగిరి

సభ్యులే యజమానులుగా ప్రజలకు విశేష సేవలందిస్తున్న ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ అర్బన్ బ్యాంకింగ్ రంగంలో ప్రత్యేక గుర్తింపుతో ముందుకు సాగుతుందని బ్యాంక్ డైరెక్టర్ పివిఎన్ మల్లికార్జునరావు అన్నారు. గురువారం మంగళగిరి బ్రాంచ్ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి బ్యాంకు డైరెక్టర్ సిహెచ్ రామారావు అధ్యక్ష వహించారు. ఖాతాదారుల విశ్వాసాన్ని సంపాదిస్తూ సామాన్యుల బ్యాంకుగా 110 ఏళ్లుగా సామాన్య పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా లాభదాయకంగా సేవలందిస్తున్నట్లు బ్యాంక్ డైరెక్టర్ పి.వి.ఎన్. తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార స్ఫూర్తితో సభ్యుల సంక్షేమానికి అనుగుణంగా పథకాలు అమలు చేస్తున్నాము. దేశ ఆర్థిక పురోభివృద్ధిలో సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. పేదరికం, ఆకలి, ఆర్థిక అసమానతలు వంటి సవాళ్లను ఎదుర్కోవడంలో సహకార సంఘాల పాత్ర కీలకం అన్నారు. డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు మాట్లాడుతూ చిన్న వ్యాపారులు, వృత్తికారులు, విద్యా-వైద్య అవసరాల కోసం బ్యాంక్ రుణాలను అందించి ప్రజల స్వయం అభివృద్ధికి తోడ్పడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా అరవింద స్కూల్ విద్యార్థులతో వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బ్యాంక్ డైరెక్టర్లు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. సదస్సులో బ్యాంక్ జోనల్ మేనేజర్ ఈరయ్యరెడ్డి, బ్రాంచ్ మేనేజర్ రవిశంకర్, కమిటీ సభ్యులు ఎం. సాంబశివరావు, నాగకుమారి, పి. సుజాత, కాలేజ్ ప్రిన్సిపాల్ సత్యశేఖర్, రావెల శ్రీనివాసరావు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మల్లికార్జునరావు

చలపతిలో నేడు జాబ్ మేళా

ప్రజాశక్తి - తాడికొండ

స్కిల్ డెవలప్మెంట్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో మండలంలోని లాం చలపతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కె.సమతా వాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 37 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గన్నట్లు ఆమె తెలిపారు. 8వ తరగతి నుండి పీజీ వరకు చదువుకున్నవారు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని ఆమె తెలిపారు. ప్రముఖ కంపెనీలైన టాటా, ముత్తూట్ ఫైనాన్స్, జోయాలుకాస్, ఫ్లిప్‌కార్ట్, రాపిడో వంటి కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని ఆమె తెలిపారు. నిరుద్యోగులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె అన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు సికె కళాశాల విద్యారి ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి

జాతీయ స్థాయి బాలీబాల్ పోటీలకు తమ విద్యార్థి కట్టిపోగు మహేంద్ర ఎంపికయ్యాడని స్థానిక సికె జూనియర్ కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో గురువారం అభినందన సభ ఏర్పాటు చేశారు. అక్టోబర్ 31, ఈనెల ఒకటి రెండు తేదీల్లో చిత్తూరు జిల్లా పలమనేరు జెడ్పి హైస్కూల్లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 విభాగంలో జరిగిన సెలక్షన్లో ఎంపికయ్యాడు. మహేంద్ర ఆంధ్రప్రదేశ్ తరుపున ఈనెల 10, 11, 12 తేదీలలో మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ టీంకు ఆడనున్నాడు. మహేంద్రను కళాశాల యాజమాన్యం అధ్యక్షులు చింతక్రింది కనకయ్య, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గంజి చిరంజీవి, పాలకవర్గ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రత్నబాబు, ఫిజికల్ డైరెక్టర్ టి.రవి, కళాశాల సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

338 రోజులుగా సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

చట్టపరంగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 338వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకులు కేస్టీవెన్,సిపిఎం పట్టణ కార్యదర్శిబూరగ వెంకటేశ్వర్లు, ఎమ్మెల నరసింహారావు, షేక్ సుభాని, ఎం.ఆశీర్వాదం, బి.అంకయ్య ప్రారంభించారు. దీక్షల్లో దామవరపు సువర్ణకుమారి, బొందలపాటి నవనీతమ్మ, మొలకశారదా, దేరంగుల రమణమ్మ, వేము రిబ్కా కూర్చున్నారు. కార్మికులకు న్యాయంగా రావలసిన నష్టపరిహారం అందె వరకు సిపిఎం, సీఐటీయూ కార్మికులకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా బూరగ వెంకటేశ్వర్లు చెప్పారు. కార్యక్రమంలో వై.సాంబశివరావు, రమాదేవి, తుపాకుల నాగేశ్వరావు, దుర్గాభవాని, ఎంగురవయ్య, శివకుమారి, హిమాంబి, శరమ్మా, డి.నాగేశ్వరావు, ఏసోబు, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

సర్పంచ్ దుర్గాప్రసాద్ సత్కరిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలం రీమోడల్ చేసిన అంగన్‌వాడీ కేంద్రాలను ఐసిడిఎస్, సిడిపిఓ జి.విజయలక్ష్మి, సూపర్వైజర్ ఎండి జరీనా అంగన్వాడీ కేంద్రాలను గురువారం సందర్శించారు. అనంతరం వారు ఎంపీటీసీ చెల్లి లక్ష్మి, ఉప సర్పంచ్ రుద్రపాటి సులోచన, అంగన్వాడి కార్యకర్తలతో పాటు తమ అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి సహకరిస్తూ చేయూత నందిస్తున్న సర్పంచ్ దుర్గాప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కట్రపాడు గ్రామంలో ఎస్సీ, ఓసి అంగన్వాడీ కేంద్రాలను, జిల్లా పరిషత్ నిధులు 6 లక్షల గ్రాంటుతో రీమోడల్ చేశామన్నారు. గ్రామభివృద్ధికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

యూనిఫామ్ అందజేస్తున్న ఛైర్‌పర్సన్, కమిషనర్

పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్ పంపిణీ

ప్రజాశక్తి - తెనాలి

పురపాలక సంఘ పరిధిలోని 40 వార్డులలో పనిచేస్తున్న 301 మంది పారిశుద్ధ్య కార్మికులకు గురువారం యూనిఫామ్ అందజేశారు. మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఛైర్పర్సన్ తాడి బోయిన రాధిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం పట్టణ పరిశుభ్రతకు పాటుపడుతున్న కార్మికులకు రెండు జతల చొప్పున యూనిఫామ్ అందించినట్లు చెప్పారు. పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు కార్మికులతో పాటు ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఎం.ఏసుబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు లాంకు సిఎం చంద్రబాబు రాక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

లాంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం జరిగే ఆచార్య ఎన్‌జి రంగా 125 జయంతి ఉత్సవా లకు సిఎం చంద్రబాబు హాజరు కానున్నారు. సాయంత్రం 3.45 గంటలకు ఆయన గుంటూరులోని ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సాయంత్రం 4 గంటలకు వర్సిటీకి చేరుకుంటారు. జయంతి ఉత్సవాల్లో పాల్గొని తిరిగి ఐదు గంటలకు విశ్వవిద్యాలయం నుంచి బయలుదేరి 5.10 గంటలకు హెలిప్యాడ్ వద్దకు చేరుకుని 5.20 గంటలకు ఉండవల్లి చేరుకుంటారని అధికార వర్గాలు తెలిపాయి.

రూ. 3.16 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో రూ.3.16 కోట్లతో చేపట్టనున్న పనులకు గురువారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గుంటూరు శ్రీనివాసరావుపేట వంటి లోతట్టు ప్రాంతాల్లో వర్షాకాలం సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైన్లు మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గుంటూరు నగరాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, డ్రైనేజ్ వ్యవస్థ సుస్థిరత, రోడ్ల సదుపాయాల పెంపు వంటి అంశాలపై ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 21 డివిజన్ లోని కోదండ రామయ్య నగర్ 3వ లైన్ ఎక్స్‌టెన్షన్ వద్ద రూ. 40 లక్షలతో సిసి డ్రెయిన్, రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. గుంటూరు 21 డివిజన్ లోని కోదండ రామయ్య నగర్ 3వ, 4వ లైన్ ఎక్స్‌టెన్షన్ క్రాస్ రోడ్ వద్ద రూ. 36 లక్షలతో సిసి డ్రెయిన్, రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. 24 డివిజన్ లోని చుట్టుగుంట చెరువు నుండి పీకలవాగు వరకు జిటి రోడ్డు ఉత్తరం వైపునకు రూ.125 లక్షలతో డ్రెయిన్ నిర్మాణం జరుగుతుందన్నారు. గుంటూరు 24 డివిజన్ లోని ఎటి అగ్రహారం ప్రధాన రహదారి ప్రారంభ స్థానం వద్ద పశ్చిమం వైపున రూ.61.00 లక్షలతో చుట్టుగుంట చెరువు ప్రధాన ద్వారం వద్ద సిసి డ్రెయిన్ నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. 19 డివిజన్ లోని నల్లచెరువు మెయిన్ రోడ్ నుండి 3వ క్రాస్ రోడ్ వరకు నల్లచెరువు 15వ లేన్ వద్ద రూ 38.00 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, 19 డివిజన్ లోని మెయిన్ రోడ్ నుండి 3వ క్రాస్ రోడ్ వరకు నల్లచెరువు 12వ లేన్ వద్ద రూ. 57.00 లక్షలతో సిసి డ్రెయిన్,రోడ్డు నిర్మాణం, 20 డివిజన్ లోని కొబ్బరితోట అంతర్గత రోడ్లకు రూ .42.00 లక్షలతో కచ్చా డ్రెయిన్, బాక్స్ కల్వర్టులు వెట్ మిక్స్ రోడ్ల నిర్మాణం, 22 డివిజన్ లోని శ్రీనివాసరావుతోట 6వ లైన్ నుండి 60 అడుగుల రోడ్డు (అచ్చయ్య దాబా సెంటర్ నుండి 60 అడుగుల రోడ్డు) వరకు రూ. 41.00 లక్షలతో డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. టిడిపి నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, హనుమంతరావు, శ్రీరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మేయర్ కోవెలమూడి, ఎమ్మెల్యే గళ్ళా మాధవి

వివిఐటియులో బాలోత్సవ్‌కు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ ప్రాంగణంల బాలోత్సవ్ 2025 సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు యూనివర్శిటి ప్రాంగణం పూర్తిగా సిద్ధమైందని, గురువారం బాలోత్సవ నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన వివిఐటియు బాలోత్సవ్ వేడుకలలో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా 650 పాఠశాలల నుండి 13000 మంది విద్యార్థులు ఇప్పటికే నమోదు చేసుకున్నారని. ఈ ఉత్సవాలలో 20 అంశాలు, 61 విభాగాలలో పోటీలు నిర్వహించే బాలోత్సవ్‌కు వివిఐటియు ప్రాంగణంలో 32 వేదికలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇతర రాష్ట్రాలు, దూరప్రాంతాల నుండి విచ్చేయు విద్యార్థులకు మార్గనిర్దేశం కొరకు గుంటూరు మరియు విజయవాడ నగరాలలోని బస్టాండు, రైల్వే స్టేషన్‌లో సేవా కేంద్రాలను ఏర్పాటుచేసి యూనివర్శిటికి చెందిన బస్సుల ద్వారా బాలోత్సవ్ ప్రాంగణానికి తరలించటం జరుగుతుందన్నారు. ఎన్.ఎస్.ఎస విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లు సమాచారం కొరకు డాక్టర్ పుట్టా నాగేశ్వరరావు : 9949001586 నెంబరుకు సంప్రదించాల్సినదిగా తెలిపారు. వసతికొరకు ఇప్పటివరకు 1900 మంది బాలురు, 2800 మంది బాలికలు నమోదు చేసుకోగా అదనంగా 1500 మందికి వసతిని ఏర్పాటుచేసేందుకు బాలోత్సవ కమిటి సన్నద్ధంగా ఉందన్నారు. వసతిని వినియోగించుకొనే విద్యార్థులు దిండు,దుప్పటులు, జనరల్ మెడిసిన్స్ తమ వెంట తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. వసతి కొరకు 7386225336 నెంబరును సంప్రదించాలని, గుంటూరు, కృష్ణా జిల్లాలకు చెందిన విద్యార్థుల కొరకు వివిఐటి యూనివర్శిటికి చెందిన బస్సులు ఈరెండు జిల్లాలలో 43 రూట్లలలో అందుబాటులో ఉండగా వాటిని వినియోగించుకోవచ్చని తెలిపారు. పోటీలలో పాల్గొనేందుకు బాలోత్సవ్ ప్రాంగణానికి చేరుకున్న విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు ఉచిత వసతి మరియు భోజనం సౌకర్యాలను అందచేయనున్నారు. ఆయా రంగాలలో నిష్ణాతులైన నిపుణులను న్యాయనిర్ణేతలుగా నియమించి పోటీలలో పాల్గొనే విద్యార్థులకు తగు సూచనలు అందించటం జరుగుతుందని, బాలోత్సవ్ ప్రాంగణంలో వివిఐటి యూనివర్శిటికి చెందిన స్టూడెంట్ యాక్టివిటీ కౌన్సిల్ అధ్వర్యంలో 600 మంది ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులలు బాలోత్సవ్కు విచ్చేసిన వారికి అవసరమైన సేవ కార్యక్రమాలను అందిస్తారని నిర్వాహకులు తెలిపారు. 180 మంది ఎన్.సి.సి విద్యార్థులు రక్షణ, భద్రత కొరకు కేటాయించడం జరిగినదని తెలిపారు. వేల సంఖ్యలో విద్యార్థులు పాల్గొంటున్న నేపథ్యంలో ప్రాథమిక చికిత్స కోరకు పెదకాకాని ప్రాథమిక అరోగ్యకేంద్రం మెడికల్ క్యాంపును నిర్వహించనున్నది.గుంటూరు కిమ్స్, శ్రేష్ఠ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆరోగ్యకేంద్రం మరియు ఆధునిక అంబులెన్స్ లను ఏర్పాటు చేస్తున్నారు. పోటీలలో విజేతలుగా నిలిచినవారికి బహుమతులుగా కొండపల్లి విశిష్ట జోడుఎడ్ల బొమ్మలను అందించనున్నట్లు వి వి ఐ టి విశ్వవిద్యాలయం ప్రోఫెసర్ ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు.

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ప్రజాశక్తి - చేబ్రోలు

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్థానిక వెలుగు ఏపీఎం శ్రీలక్ష్మి తెలిపారు. గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధిగా డిఆర్‌డిఏ వెలుగు అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన డబ్బులు - మన లెక్కలు యాప్ ద్వారా ప్రతి ఒక్క గ్రూపు సభ్యురాలు ఆర్థిక విషయాలపై అవగాహన పెంపొందించు కోవాలని తెలిపార. ప్రతి సంఘ సభ్యురాలు పొందే బ్యాంకు రుణాలను జీవనోపాధి పెంపొందించేందుకు వినియోగించు కోవాలని తెలిపారు.అన్ని రుణాలతోపాటు స్త్రీ నిధి రుణాలను కూడా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ లింకేజీ ఉన్నతి విభాగం డిపిఎం కేశవ్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ కోటేశ్వరరావు, ఏపిఎం శ్రీనిధి హర్షవర్ధన్, ఏటీఎం కె.శ్రీలక్ష్మి, మండల సమాఖ్య ప్రెసిడెంట్ ఎం.గిరిజ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, అకౌంటెంట్లు, గ్రామ సంఘం ప్రెసిడెంట్లు, గ్రామ సంఘం వివోఏలు, మహిళా సభ్యురాలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

శ్రీచైతన్య విద్యా సంస్థల్లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్‌పర్సన్ జాన్సీలక్ష్మీబాయి 78వ జన్మదినం సందర్భంగా తలసేమియా నీడ్స్ సెంటర్, శ్రీచైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక లక్ష్మీపురంలోని ఐకాన్ క్యాంపస్‌లో జరిగిన రక్తదాన శిబిరాన్ని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రక్తదానం అవసరాన్ని గుర్తించి, ఇటువంటి శిబిరాలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. విద్యతోపాటు, విద్యార్థుల్లో విలువలు, సామాజిక సేవా దృక్పదం పెంపొందించటానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. అనంతరం కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. శ్రీచైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఎజిఎం ఈమని దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశంలో 25 రాష్ట్రాల్లో ఈ రోజు రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ క్యాంపస్‌ల డీన్‌లు, ప్రిన్సిపాల్స్, ఎజిఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ఘటనపై మంత్రి దుర్గేష్ ఆవేదన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ఘటనపై లండన్ పర్యటనలో ఉన్న గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆరా తీశారు. ఫుడ్ పాయిజన్ తో వందలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురవ్వడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన కారణాలపై ఆరా తీశారు. ఈ ఘటనపై విభిన్న కోణాల్లో క్షుణ్ణంగా విచారణ చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిటీకి మంత్రి దుర్గేష్ ఫోన్ ద్వారా పలు సూచనలు చేశారు.

వర్సిటీ దూరవిద్య కేంద్రంపై ఆరోపణల వెల్లువ

ప్రజాశక్తి - గుంటూరు రూరల్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ దూర విద్యా కేంద్రంలో ఆరోపణలపై నియమించిన విచారణ కమిటీ ఎదుట ఉద్యోగులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నట్లు సమాచారం. సీ డీ సి డీన్ ఆచార్య వి. రవికుమార్, ఆచార్య పి.జె రత్నాకర్, లతో దూరవిద్య కేంద్రంలోని ఆరోపణలపై విచారణకు కమిటీ నియమించారు. ఈ కమిటీ ఎదుట హాజరైన ఉద్యోగులు కొందరు టార్గెట్ గా ఆరోపణలు చేసినట్లు విశ్వవిద్యాలయంలో ప్రచారం జరుగుతుంది. ఒక ఉద్యోగి అర్హతలపై అసైన్మెంట్ మార్కుల వ్యవహారం పై కూడా ఫిర్యాదులు జరిగినట్లు సమాచారం. దూరవిద్య కేంద్రంలో గ్రూపులుగా ఉద్యోగులు విడిపోవడం పరిపాలనలో పంపకాలే కారణమని కొందరు ఆరోపిస్తున్నారు.

వివాదాల కేంద్రంగా దురవిద్య కేంద్రం

ఇన్చార్జి విసి పాలనలో దూర విద్యా కేంద్రం వివాదాలకు నిలయంగా మారింది. ఆరోపణలు ఉన్న ఉద్యోగులను అందలం ఎక్కించడం, గతంలో సస్పెండ్ అయిన వారికి కీలక భూమిక ఇవ్వడం తో ప్రతిష్ట మసక బారుతుందని పలువురు భావిస్తున్నారు. దూర విద్య పరీక్షలలో కాపీయింగ్, అబ్జర్వర్లకు దేహశుద్ధి, పి సి ఆర్ లలో చేతివాటం, బఫర్ల ముద్రణపై విమర్శలు, ఆర్డర్లు లేకుండానే తనిఖీలు, మూడు కవర్ల విధానం వంటి ఆరోపణలు ప్రతిష్టను మరింతగా దిగజార్చాయని చెప్పక తప్పదు. గ్రూపులను ప్రోత్సహించడం వివాదాస్పదమైన ఉద్యోగులను కలెక్షన్ రాయుళ్ల కు ప్రాధాన్యత ఇవ్వడం తో దూరవిద్య కేంద్రం ప్రతిష్ట దిగజారుతున్నదని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఈ నేపథ్యంలో చర్యలు చేపట్టాలని వర్సిటీకి వెన్నుముకగా ఉన్న దూరవిద్య కేంద్రం ను పరిరక్షించాల్సిన బాధ్యత వర్సిటీ భవిష్యత్తు రీత్య ఎంతో అవసరమని శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు. డిగ్రీ కోర్సులను కోల్పోవడం సైకాలజీ కోర్సులను తొలగించడం తో ప్రాధాన్యత కోల్పోయిన దూర విద్యా కేంద్రం వివాదాలతో పరిపాలన లోపాలతో మరింత దిగజారింది. వర్సిటీ ఆదాయానికి వెన్నుముక అయిన దూర విద్యా కేంద్రాన్ని ఇదే రీతిలో పాలన కొనసాగిస్తే వర్సిటీలో ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని ఆచార్యులు వాపోతున్నారు.

ట్రంపు సుంకాలను వ్యతిరేకించాలి : మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, సింహాద్రి మహేశ్వరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత్‌పై ట్రంప్ మోపిన సుంకాలను వ్యతిరేకించాలని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు పిలుపునిచ్చారు. మంగళగిరి మండలం కాజాలో సిపిఎం నాయకులు సింహాద్రి మహేశ్వరరెడ్డి 15వ వర్ధంతి సభ జరిగింది. సభకు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదా ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత మహేశ్వరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభలో లక్ష్మణరావు పాల్గొని ప్రసంగించారు. ట్రంపు సుంకాలు భారతదేశానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. వ్యవసాయ రంగం, టెక్స్ టైల్, రొయ్యల పరిశ్రమ రంగాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, లక్షలాదిమంది ఉపాధి కోల్పోతున్నారని వివరించారు. లక్షలాది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయన్నారు. అమెరికాలో చదువుకునేందుకు ఇతరత్రా ఉద్యోగ అవకాశాలకు వెళ్లిన భారతీయులకు సంకెళ్లు వేసి ఇండియాకి తరలిస్తే పాలకులు కనీసం నోరు మెదపకపోవడం సిగ్గుచేటు అన్నారు. దుర్మార్గమైన చర్యను ప్రభుత్వం ఖండించలేదన్నారు. మోడీ, ట్రంప్ బొమ్మా బొరుసు లాంటివారని, ప్రజలకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పవన్, చంద్రబాబు ట్రంప్ విధానాలపై కనీసం స్పందించలేదన్నారు. పశ్చిమగోదావరి తూర్పుగోదావరి జిల్లాలలోని రొయ్యల రైతులు సుంకాల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఎగుమతులు డీలా పడ్డాయన్నారు. కానీ నేటికీ పాలకులు ఆ అంశాలు పట్టకపోవడం శోచనీయమన్నారు. చైనాపై 200 శాతం సుంఖాలు విధిస్తే ధైర్యంగా తిప్పి కొట్టారన్నారు. తమ దేశంలో ఖనిజ సంపదను నిలిపివేస్తామంటూ అల్టిమేట్టం జారీ చేయడంతో ట్రంప్ దిగొచ్చాడని, కానీ మోడీ ట్రంప్‌కు దాసోహం అన్నట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో వ్యవసాయ రంగ ఉత్పత్తులు ను దెబ్బతీయడం, ఆపై దేశ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేయడమే ట్రంప్ లక్ష్యంగా సుంకాలను విధిస్తున్నారని పేర్కొన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ నిలవాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ కామ్రేడ్ సింహాద్రి మహేశ్వర్ రెడ్డి స్ఫూర్తితో స్థానిక సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఏడవ తేదీన గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో పెట్టుబడిదారీ విధానాలు భవిష్యత్తు అనే అంశంపై జరిగే సదస్సులో సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు డివి రాఘవులు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. వర్ధంతి సభలో మండల కార్యదర్శి ఉద్దంటి దుర్గారావు, నాయకులు బి.కోటేశ్వరి, డి,నరసింహారావు, సింహాద్రి సుమ, జి. బాబు వరప్రసాద్, కాజా శివ శంకర్రావు, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
I.A.NO. 1231/2024 IN I.A.NO. 1147/2024 IN O.S. NO. 1016/2024

Between:
Kurra Padmavathi ....Petitioner/Proposed party
AND
1) Paruchuri Ramesh (plaintiff)
2) Kurra Siva Gopi (Defendant) ......Respondents

To
R-2 : Kurra Siva Gopi S/o. Sambasiva Rao, R/o. Door No. 4-54, Uppalapadu village Pedakakani Mandal, Guntur District.

పై నంబరు దావాను 1వ రెస్పాండెంట్ 2వ రెస్పాండెంట్ పై ప్రామిసరీ నోటు డబ్బులు రికవరీ కోసం దాఖలు చేసి యున్నారు. సదరు దావాతో పాటు ఐ.ఏ.నం.1147/2024ను 2వ రెస్పాండెంట్కు చెందిన స్థిరాస్తిని జప్తు చేయమని కోరుచూ దాఖలు చేసి యున్నారు. పిటీషనర్ పై నంబరు ఐ.ఏ.నెం. 1147/2024లో తనను పార్టీగా చేర్చవలసినదిగా ఐ.ఏ.నెం. 1231/2024ను దాఖలుచేసియున్నది. సదరు పిటీషన్ ఐ.ఏ.నెం. 1231/2024 నందు మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ద్వారా మీకు నోటీసు ఇచ్చుటకు ఉత్తర్వులు జారీచేసి ది. 26-11-2025నకు వాయిదా వేసినారు. కనుక సదరు వాయిదా తేదీనాడు మీరు స్వయముగా గానీ, మీ ప్లీడరుగారి ద్వారాగానీ శ్రీ కోర్టువారి ఎదుట ఉదయం గం. 10.30 ని.లకు హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని తెలుసుకొన గలరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ : 26-11-2025

జ. గంగాధరరావు
పిటీషనర్ తరపు న్యాయవాది
సెల్ నెం.9000839613

మునగ పంట వేయండి.. ప్రభుత్వ ప్రోత్సాహం అందుకోండి

రైతులకు మునగ విత్తనాలు అందజేస్తున్న ఐఎఫ్‌సి సిబ్బంది

ప్రజాశక్తి - పెదనందిపాడు

మునగ పంట సాగు, ప్రోత్సాహం కొరకు ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రాయితీ ఇస్తుందని ఫీల్డ్ అసిస్టెంట్ రజని తెలిపారు. గురువారం వరగాని గ్రామంలో రైతులకు మునగ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ పెరటి మొక్క నుండి వాణిజ్య పంట వరకు మునగ సాగు పెరిగిందన్నారు. మునగ కాయలకే కాకుండా, ఆకులకు కూడా విపరీతంగా గిరాకీ ఉందని తెలిపారు. విటమిన్ ఎ, సి, కాల్షియం, ఐరన్ అంటే పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాకుండా రోగని రోధక శక్తి పెరగడానికి, రక్తపోటు నియంత్రించడానికి, మధు మేహం, బరువు తగ్గటం, జుట్టు పెరుగుదలకు మునగ తోడ్పడు తుందన్నారు. తమిళనాడు వంటి ప్రాంతాలలో మునగాకు పొడిని కూరలలో ఎక్కువగా వినియోగిస్తూ, బిస్కెట్లు, పిండి వంటకాల తయారీలో కూడా ఉపయోగిస్తారని తెలిపారు. అలాంటి ప్రాంతాల నుండి పీకేఎమ్ 1 వెరైటీ మునగ విత్తనాలను గురువారం వరగాని గ్రామంలో రైతులకు పెదనందిపాడు వ్యవసాయ, అనుబంధ రైతు ఉత్పత్తిదారుల సంస్థ ద్వారా సమీకృత వ్యవసాయంలో భాగంగా పంపిణీ చేశారు. వీటి నిర్వహణకు రెండు సంవత్సరముల పాటు ప్రభుత్వం లక్ష రూపాయలకు పైగా సహకారం అందిస్తుందని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా డ్రయ్యర్లు, డ్రిప్ ఇరిగేషన్ వంటి పరికరాలు రాయితీపై పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్సీ యాంకర్ పర్సన్ కె.చారు శ్రీ, ఎంపీఈవో శ్రావణి, రైతు సోదరులు పాల్గొన్నారు.

లింకు దస్తావేజులు పోయినవి

మల్లెల రాంబాబు, తండ్రి: లేటు జగన్నాధం అను నా తాలూకు ఆస్తికి సంబంధించిన నెం. 7415/2011రు గల లింకు దస్తావేజును తీసుకుని 3-11-2025 తేదీన నా స్వగృహం నుండి చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమునకు వెళుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. కావున దస్తావేజు దొరికిన వారు దయచేసి నాకు అందించగలరని మనవి.

చిరునామా:
మల్లెల రాంబాబు, తండ్రి: లేటు జగన్నాధం,
డోర్ నెం.37-272, పురుషోత్తమపట్నం,
చిలకలూరిపేట, పల్నాడు జిల్లా.
సెల్ నెం..8977779192.

మాట్లాడుతున్న డిపిఎంఓ శ్యామ్

కుష్టువ్యాధి ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చు

ప్రజాశక్తి - తెనాలి

కుష్టును ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ చెప్పారు. స్థానిక మెప్మా కార్యాలయంలో ఈ నెల 17 నుంచి డిసెంబరు 3వరకు జరుగు లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ప్రోగ్రాంను పురస్కరించుకుని కుష్టు వ్యాధిపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి ఒక సాధారణ వ్యాధి అని అన్నారు. కుష్టు వ్యాధిని అశ్రద్ధ చేస్తే తీవ్ర పరిణామాలు, ఎదుర్కోవాల్సి వస్తుందని, గుర్తించిన వెంటనే చికిత్స పొందటం ద్వారా వ్యాధిని నూటికి నూరు శాతం నయం చేయవచ్చునన్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎ.బాలచంద్రమౌళి, బి.మల్లేశ్వరరావు, లెప్రా సోసైటీ సూపర్‌వైజర్ రమణ, చెన్ను చంద్రమ్మ, వేణుగోపాల రావు, వీణ, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పట్టణ పరిధిలో ఉన్న 70 మంది రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ ఇచ్చారు.

వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్

సచివాలయానికి తాళం.. కమిషనర్ ఆగ్రహం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో వార్డు సచివాలయానికి తాళం వేసి ఉండటం పట్ల మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వార్డు సచివాలయాలను పరిశీలించేందుకు గురువారం కమిషనర్ పట్టణంలో పర్యటించారు. 31వ వార్డులో 36వ నెంబరు సచివాలయం తాళం వేసి ఉండటాన్ని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటల సమయంలో తాళం వేయడానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఒక్కరైనా కార్యాలయంలో ఉండాలి కదా అని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి పరిస్థితి పునరావఅతం కాకూడదని సిబ్బందిని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

నోటీసు
మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.పి.నెం.25/2025

బిట్వీన్:
రామినేని సాంబశివ రావు ...పిటీషనరు
మరియు
మూలపరెడ్డి ధర్మతేజ వగైరాలు ....రెస్పాండెంట్లుటు,

R-2: కొంకిమల్ల వనజా కుమారి, భర్త.శ్రీనివాస రావు, నివాసం.డోర్ నెం.17-9-22, శ్రీనివాస నిలయం,జగదేశ్వరీ హాస్పిటల్ వెనుక వైపు, గంగానమ్మపేట, తెనాలి, గుంటూరు జిల్లా.
R-4: కొగంటి యశ్వంత్, తండ్రి.శివ ప్రసాద్, నివాసం డోర్ నెం.12-3-4, యర్రవారి వీధి, పాండురంగ పేట, తెనాలి, గుంటూరు జిల్లా.

పై నెంబరు ఐ.పి.పిటీషనులో 2&4వ రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.14-11-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది.14-11-2025

J.శ్రీనివాస రావు, పిటీషనరు తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్:8142676540

దావా సమను
మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S No. 341/2025

బిట్వీన్ :
ధూళిపాళ్ళ హరిబాబు ...వాది
మరియు
గోపిశెట్టి అప్పారావు ...ప్రతివాది

To, ప్రతివాది :
గోపిశెట్టి అప్పారావు S/o కోటేశ్వరరావు విశదల గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా

ఇందుమూలముగా పై ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా పై దావాలోని వాది మీ పై దావా ప్రామిసరి నోటు బాకీ వసూలు నిమిత్తం దావా వేసినందున మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారా దావాసమన్లు పంపిననూ తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున మీకు పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు తెలియజేయడమైనది. మీరు ది.17-11-2025 న ఉదయం 10:30 ని॥ లకు పై కోర్టువారి యెదుట స్వయముగా గానీ, ప్లీడరు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షయందు విచారించి తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా ది.17-11-2025

తాళ్ళూరి మల్లికార్జున రావు
చావా బాబురావు
అడ్వకేట్స్, సత్తెనపల్లి.

నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.1128/2025 O.S No. 341/2025

బిట్వీన్ :
ధూళిపాళ్ళ హరిబాబు ...పిటీషనర్/వాది
మరియు
గోపిశెట్టి అప్పారావు ...రెస్పాండెంట్/ ప్రతివాది

To, రెస్పాండెంట్:
గోపిశెట్టి అప్పారావు S/o కోటేశ్వరరావు విశదల గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా

ఇందుమూలముగా పై ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా పై దావాలోని వాది మీ తాలూకు స్థిరాస్థిని జప్తు పరచమని కోరుచూ I.A.No.1128/2025 గా పిటిషన్ దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున మీ అప్పీరెన్స్ నిమిత్తం ది. 17-11-2025 నకు పై కోర్టువారు యెదుట వాయిదా ఉండియున్నది. కనుక వాయిదారోజున ఉదయం 10:30 ని॥ లకు పై కోర్టువారి యెదుట స్వయముగా గానీ, ప్లీడరు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షయందు విచారించి తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా ది.17-11-2025

తాళ్ళూరి మల్లికార్జున రావు
చావా బాబురావు
అడ్వకేట్స్, సత్తెనపల్లి.

జనరల్ నోటీసు
మహరాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టు : గురజాల
ఐ. పి. నం. 59/2025.

బిట్వీన్ :
గలం లక్ష్మయ్య ☐ పిటీషనరు.
మరియు.
పసుపులేటి బ్రహ్మయ్య మరియు ఇతరులు. ☐ రెస్పాండెంట్స్.

1. పసుపులేటి బ్రహ్మయ్య, తండ్రి పాపయ్య, వయసు 40 సం॥, వ్యాపారం, తక్కెళ్ళపాడు గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
2 . పాశం లింగరాజు , తండ్రి వీరయ్య, వయసు. 34 సం॥, తక్కెళ్ళపాడు గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.
3. కిచెమశెట్టి బాలకృష్ణ, తండ్రి రాములు ,వయస్సు. 38 సం॥, తక్కెళ్ళపాడు గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.

పైన తెలిపిన పిటీషనరు, తనను ఇన్ సాల్వెంటుగా డిక్లేర్ చెయ్యమని, పైన తెలిపిన కోర్టులో రెస్పాండెంట్స్ మీద ఇన్‌సాల్వెంట్ పిటీషను దాఖలు చేసి ఉన్నారు. పైన తెలిపిన వారు కాకుండా ఇంకా ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల ది. 12.11.2025 న ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి యందు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ పరచగలరు. లేని యెడల. మీ పరోక్షమున పిటీషను తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.)

వాయిదా తేదీ.12.11.2025

D. కిరణ్ దాస్,
పిటీషనరు తరపు న్యాయవాది,
Cell.No.9948847867.

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
ఏ.యస్.నెం.7/2021

బిట్వీన్:
పులిపాటి రాజా రావు వగైరాలు ...అప్పీలెంట్లు
మరియు
గొట్టిపాటి నిత్యానంద కుమార్ వగైరా ...రెస్పాండెంట్లుటు,

R-1: గొట్టిపాటి నిత్యానంద కుమార్, తండ్రి.నరసింహా స్వామి,R/o.,C/o.నరసింహా రావు,ఆడిటర్, సీతా టవర్స్ ఎదురు,లక్ష్మిపురం 4వలైను, గుంటూరు.
R-2: ముప్పానేని వెంకటేష్, తండ్రి.వసంత కుమార్, నివాసం.డోర్ నెం.5-60-120/ఎ, అశోక్ నగర్ 5వలైను, గుంటూరు.

పై నెంబరు అప్పీలు దావా లో 1& 2వ రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది.04-12-2025 కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదా తేది.04-12-2025

సానికొమ్ము సుబ్బారెడ్డి, అప్పీలెంట్స్ తరపు అడ్వకేట్,
అంకమ్మ నగర్, గుంటూరు.

సమాచారం లేని సమావేశంపై వైసిపి కౌన్సిలర్ ఆగ్రహం

ప్రజాశక్తి - తెనాలి

కౌన్సిలర్ కు సమాచారం లేకుండా వార్డులో పార్టీ సమావేశం నిర్వహించడాన్ని 32వ వార్డ్ కౌన్సిలర్ మట్లపూడి సంధ్యారాణి తప్పు బట్టారు. నిరంతరం వార్డు ప్రజలతో మమేకమై ఉంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తనకు సమాచారం లేకుండా సమావేశాలు ఎలా నిర్వహిస్తారంటూ గురువారం ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పరిణామాలు పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తాయని, నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్పందించి పార్టీని తప్పుదారి పట్టిస్తున్న వ్యక్తులపై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి దష్టికి విషయాన్ని తీసుకువెళ్ళడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. పార్టీ స్పందించకుంటే భవిష్యత్తులో జరిగే నష్టానికి కూడా పార్టీయే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

నైతిక విలువలు- భావోద్రేకాల నియంత్రణపై కెఎల్‌యులో అవగాహన సదస్సు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

విలువలు పాటించినప్పుడే విజయం సాదించవచ్చునని ప్రముఖ సోషల్ ఆక్టివిస్ట్ , కౌన్సిలర్ మాలతి అన్నారు. గురువారం నాడు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన కెఎల్ యు లో నైతిక విలువలు -భావోద్రేకాల నియంత్రణపై అవగాహనా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తు ప్రతీ విధ్యార్థి నైతిక విలువలు కలిగి ఉన్నప్పుడు ఉన్నతమైన లక్ష్యాలను అధిరోహించడానికి అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా యువతను పెడద్రోవ పాటించే స్నేహాలకు, బంధాలకు దూరంగా ఉన్నప్పుడే.. కోరుకున్న ఆశయాలను చేరుకుంటారాని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో విసిలు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విధ్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ కెఆర్ఎస్. ప్రసాద్, కెఎల్ ఉమెన్ డెవలెప్ మెంట్ సెల్ కన్వీనర్ రూత్ రమ్య, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్ శ్రీలక్ష్మి, విజయ రత్నం, విఇసి విభాగం సైకాలజిస్టులు కిషోర్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యును సందర్శించిన రట్జర్స్ బిజినెస్ స్కూల్ అసిస్టెంట్ డీన్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ది స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ న్యూజెర్సీలో భాగమైన రట్జర్స్ బిజినెస్ స్కూల్ అసిస్టెంట్ డీన్ థామస్ హిల్ గురువారం కెఎల్ యూనివర్శిటీని సందర్శించారు. ఇది టాప్ 15 యుఎస్ పబ్లిక్ యూనివర్సిటీలలో ఒకటిగా నిలిచింది. తన పర్యటన సందర్భంగా, మిస్టర్ హిల్ తన ప్రపంచ కెరీర్ ట్రెండ్‌లు, అభివృద్ధి చెందుతున్న యుఎస్ జాబ్ మార్కెట్ మరియు బిజినెస్ అనలిటిక్స్, క్వాంటిటేటివ్ ఫైనాన్స్, హెల్త్ కేర్ అనలిటిక్స్ వంటి రంగాలలో మాస్టర్స్ ప్రోగ్రామ్‌లు వృత్తిపరమైన వృద్ధిని ఎలా వేగవంతం చేయగలవో అనే దానిపై చివరి సంవత్సరం విద్యార్థులకు ఆకర్షణీయమైన మాట్లాడారు. ఈ సందర్శన కెఎల్ విశ్వవిద్యాలయం రట్జర్స్ ఇండియా టూర్‌లో చేర్చడాన్ని సూచిస్తుంది, ఇది ఇప్పటికే ఐఐఎం ఇండోర్, ఎక్స్ఎల్ ఆర్ ఐ జంషెడ్‌పూర్ వంటి అగ్ర సంస్థలను కలిగి ఉంది. డాక్టర్ జి.పి. సారథి వర్మ అతిథిని సత్కరించారు. డాక్టర్ పి.వి.ఆర్. ప్రసాద్ రావు, డాక్టర్ అనుష, జమీందార్ వంటి సీనియర్ అధ్యాపకులు ఈ సంభాషణలో పాల్గొన్నారు.

ముస్లిమ్ మైనారిటీలకు కూటమి ప్రభుత్వంఏం చేసిందో చెప్పాలి

ప్రజాశక్తి తెనాలి

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనారిటీలకు చేసిన మేలు ఏమిటో స్పష్టం చేయాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ గుంటూరు పార్లమెంట్ కన్వీనర్ షేక్ ఖలీల్ డిమాండ్ చేశారు. టిడిపి సీనియర్ నాయకులుగా ఉన్న ఆయన ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఘాటు విమర్శలు చేశారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ 2024-25 రాష్ట్ర బడ్జెట్ ను నవంబర్ లో ప్రవేశపెట్టి, మైనారిటీ సంక్షేమం కోసం రూ.4,376 కోట్లు కేటాయించిందని, 2025- 26 రాష్ట్ర బడ్జెట్లో రూ 5,434 కోట్లు కేటాయించిందని, ఇందులో రూ 2,512 కోట్లు సబ్ ప్లాన్ ద్వారా కేటాయించిందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ ప్రకటించి దాదాపు 8 నెలలు పూర్తికావస్తున్నా, ఉప ప్రణాళిక ద్వారా గాని, కేటాయించిన బడ్జెట్ ద్వారా కాని ఏఏ పథకాలు అమలు చేశారో, తద్వారా మైనారిటీలకు చేకూరిన లబ్ధి ఏమిటో కూటమి ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 18 నెలల పాలనలో ఎన్నికలలో ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీల నెరవేర్పుపై కూడా స్పందించాలన్నారు. హజ్ యాత్రికులకు నిధుల కేటాయింపు, యాత్రికుల ప్రయాణం పై ప్రభుత్వం చేసిన ప్రకటనలు అన్ని బూటకమేనని ఆరోపించారు. దశాబ్ద కాలంగా అమలవుతున్న ఇమామ్, మౌజన్ల గౌరవ వేతనాలు సంవత్సరకాలం పైబడి పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే చెల్లించాలన్నారు. మసీదుల నిర్వహణకు ప్రతినెల రూ 5వేలు చెల్లిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. అభద్రతాభావం లో ఉన్న ముస్లిం మైనారిటీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి భరోసా కల్పించాలని కోరారు.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా – భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు:

ఋణగ్రహీత: మెస్సర్స్ యావధేయ రాయల్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్: ఇమ్మడి కృష్ణ చైతన్య, తండ్రి: ఇమ్మడి సత్యనారాయణ, డోర్ నెం: 12-305, చీరాల రోడ్డు, మద్ది నగర్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **తనఖాదారులు మరియు హామీదారులు: 1. శ్రీ ఇమ్మడి కృష్ణ చైతన్య,** తండ్రి: ఇమ్మడి సత్యనారాయణ, డోర్ నెం: 25-207, 17వ వార్డు, దర్గా వీధి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **2. శ్రీ ఇమ్మడి కృష్ణ చైతన్య,** తండ్రి: ఇమ్మడి సత్యనారాయణ, సెయింట్ చార్లెస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర, కాసు వెంకటరెడ్డి నగర్, మను కొండవారి పాలెం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **3. శ్రీమతి ఇమ్మడి రాణి సంయుక్త,** తండ్రి: ఇమ్మడి సత్యనారాయణ, డోర్ నెం: 25-207, 17వ వార్డు, దర్గా వీధి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **4. శ్రీమతి ఇమ్మడి రాణి సంయుక్త,** తండ్రి: ఇమ్మడి సత్యనారాయణ, సెయింట్ చార్లెస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర, కాసు వెంకటరెడ్డి నగర్, మను కొండవారి పాలెం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **5. శ్రీమతి ఇమ్మడి విజయ శాంతి,** భర్త: ఇమ్మడి సత్యనారాయణ, డోర్ నెం: 25-207, 17వ వార్డు, దర్గా వీధి, సుబ్బయ్య తోట, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616. **5. శ్రీమతి ఇమ్మడి విజయ శాంతి,** భర్త: ఇమ్మడి సత్యనారాయణ, సెయింట్ చార్లెస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ దగ్గర, కాసు వెంకటరెడ్డి నగర్, మను కొండవారి పాలెం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522616.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ ఇమ్మడి కృష్ణ చైతన్య మరియు శ్రీమతి ఇమ్మడి రాణి సంయుక్త కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **అస్సెట్ రికవరీ బ్రాంచి (79170),** సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద **ది. 28.08.2024** తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ద్వారా అందులో పేర్కొన్న సమయంలోగా బకాయిలు చెల్లించాలని మిమ్మల్ని కోరడమైనది. మీరు ఆ నోటీసులో నిర్దేశించిన గడువులోగా దాన్ని పాటించడంలో విఫలం అయినందున అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6 / 8తో కలిపి **ది. 17-10-2025**న సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. ఈ-వేలం యొక్క తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఈ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, మీరు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకి ముందే బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా చెల్లిస్తే, ఆస్తి అమ్మకం కోసం ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) లో పేర్కొన్నట్లుగా మీరు మీ ఆస్తిని విముక్తి చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి

ఆస్తి 1: పల్నాడు జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ పరిధి, పురుషోత్తమపట్నం గ్రామం, బ్లాక్ నెం: 37, దగ్గరి డోర్ నెం: 37-375 లో ఉన్న 2360.63 చదరపు గజాలు విస్తీర్ణంలో ఉన్న నివాస ఖాళీ స్థలము. దీని రివైజ్డ్ డి. నెం: 336-2-ఎ-3 (పాత డి. నెం: 336/2ఎ3, 2ఎ4 & 2సి2) గా ఉంది. ఇది శ్రీ ఇమ్మడి కృష్ణ చైతన్య గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** నూనె పానకాలు మాన్యం గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** విడదల చిన్న సత్యం గారికి చెందిన ఆస్తి, **పడమర:** ఇమ్మడి సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** 18 అడుగుల వెడల్పు గల బజారు (రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం: 3382/2018 తేది 05/06/2018, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట).

ఆస్తి 2: పల్నాడు జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ పరిధి, పురుషోత్తమపట్నం గ్రామం, బ్లాక్ నెం: 25, దగ్గరి డోర్ నెం: 25-205 లో గల 55.00 చదరపు గజాలు విస్తీర్ణంలోని నివాస ఖాళీ స్థలము. దీని రివైజ్డ్ డి. నెం: 148/ఎ/సి (పాత డి. నెం: 148/సి) గా ఉంది. ఇది శ్రీమతి ఇమ్మడి రాణి సంయుక్త గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** ఇమ్మడి రాణి సంయుక్త గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** మిర్యాల వెంకటేశ్వర్లు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర:** ఇమ్మడి సత్యనారాయణ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** బజారు (రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం: 1486/2008 తేది 11/04/2008, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట & రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం: 1423/2017 తేది 27/03/2017, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట).

ఆస్తి 3: పల్నాడు జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ పరిధి, పురుషోత్తమపట్నం గ్రామం, బ్లాక్ నెం: 25, దగ్గరి డోర్ నెం: 25-205 లో గల 55.00 చదరపు గజాలు విస్తీర్ణంలోని నివాస ఖాళీ స్థలము. దీని రివైజ్డ్ డి. నెం: 148/ఎ/సి (పాత డి. నెం: 148/సి) గా ఉంది. ఇది శ్రీమతి ఇమ్మడి రాణి సంయుక్త గారికి చెందినది. **హద్దులు: తూర్పు:** కొత్త వెంకటరత్నం గారికి చెందిన ఆస్తి మరియు బజారు, **దక్షిణం:** మిర్యాల వెంకటేశ్వర్లు మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **పడమర:** ఇమ్మడి రాణి సంయుక్త గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం:** బజారు (రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం: 1487/2008 తేది 11/04/2008, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట & రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం: 1424/2017 తేది 27/03/2017, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట).

(ఆస్తి- 2 & 3: దస్తావేజుల ప్రకారం మొత్తం 110 చదరపు గజాలు (55.00 + 55.00) గా ఉంది, కానీ పొందిన విలువ ప్రకారం 78 చదరపు గజాలు మాత్రమే పరిగణించబడింది).

తేది: 24.10.2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా – భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా ఆబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.5-678, జి.టి. రోడ్డు, ఎన్. హెచ్. -5, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. **2) శ్రీ తుబాటి రామారావు,** తండ్రి : లేటు తుబాటి చిన్నబ్బాయ్, మేనేజింగ్ డైరెక్టర్, డోర్ నెం. 5-678, జి.టి. రోడ్డు, ఎన్. హెచ్. -5, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. **హామీదారులు : 1) శ్రీ తుబాటి రామారావు,** తండ్రి : లేటు తుబాటి చిన్నబ్బాయ్, మేనేజింగ్ డైరెక్టర్, డోర్ నెం. 5-678, జి.టి. రోడ్డు, ఎన్. హెచ్. -5, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. **2) శ్రీమతి తుబాటి కస్తూరి,** డోర్ నెం. 5-678, జి.టి. రోడ్డు, ఎన్. హెచ్ -5, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. **3) శ్రీమతి కాట్రు విజయలక్ష్మి,** భర్త : కాట్రు శ్రీనివాసరావు, డోర్ నెం. 5-55, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. **4) శ్రీ ముప్పాళ్ళ కృష్ణా రావు,** డోర్ నెం. 5-27-3, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. **5) శ్రీమతి ముప్పాళ్ళ పద్మావతి ఊరఫ్ చిన్నమ్మాయి,** భర్త : కృష్ణారావు, డి.నెం. 5-27-3, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619. 5. శ్రీమతి తుబాటి నాగ మల్లేశ్వరి & ఇతరులు (లేటు తుబాటి చిన్నబ్బాయి గారికి చట్టపరమైన వారసులు) డోర్ నెం. 5-678, జి.టి. రోడ్డు, ఎన్. హెచ్. -5, గణపవరం గ్రామం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా - 522619.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 15-11-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 01-04-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తినీ విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తుల వివరాలు

తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి :

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : ఐటమ్ నెం.1 : మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, వీర అసోసియేట్స్ స్పిన్నింగ్ మిల్ ప్రక్కన, ఎన్. హెచ్. -5 రోడ్డుకి ఆనుకొని, గణపవరం గ్రామ సర్వే నెం. 131ఎ/ఎ, 131-ఎ/బి, 130/సి, 132/7 వద్ద ఎకరా 2.77 సెంట్లు (0.10 + 0.99 + 1.68) లేదా 13406.80 చ॥గ॥లు, అప్రూవ్డ్ ప్లాన్ ప్రకారం 12929.42 చ॥గ॥ లు మరియు వాల్యూయేషన్ ప్రకారం 12202.89 చ॥గ॥లు (మిగిలిన స్థలము 726.53 చ॥గ॥ లు ఆమోదించబడిన ప్రణాళిక ప్రకారం ఎన్. హెచ్-5 రోడ్డు విస్తరణకు మిగిలి ఉంది) విస్తీర్ణంలోని భూమి అందలి ఎసిసి షీట్ రూఫ్ కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్, గోడౌన్స్ మరియు ఆర్‌సిసి రూఫ్ ఆఫీస్ బిల్డింగ్స్, స్టాఫ్ క్వార్టర్స్ మొ॥.

డి.నెం. 131/ఎ/ఎ, 131/ఎ/బి, 130/సి వద్ద ఎకరా 0.990 సెంట్లు కి హద్దులు : తూర్పు : చల్లగుండ్ల సుబ్బయ్య గారికి చెందిన ఆస్తి, **పడమర :** గ్రాండ్ ట్రంక్ రోడ్డు, **ఉత్తరం :** కమ్మ వెంకటరావు, **దక్షిణం :** మెస్సర్స్ వంశీ కాటన్ ఇండస్ట్రీస్ కి చెందిన ఆస్తి. **హద్దులు : డి.నెం. 131/ఎ/ఎ, 131/ఎ/బి, 130/సి వద్ద ఎకరా 1.68 సెంట్లు : తూర్పు :** చల్లగుండ్ల సుబ్బయ్య గారికి చెందిన ఆస్తి మరియు డొంక, **పడమర :** గ్రాండ్ ట్రంక్ రోడ్డు, **ఉత్తరం :** కొత్త కోటేశ్వరరావు మరియు ఇతరులు, **దక్షిణం :** నాదెండ్ల వెంకటేశ్వరరావు కంపెనీకి చెందిన జాయింట్ గోడ ఆస్తి.

డి.నెం. 132/7 వద్ద ఎకరా 0.10 సెంట్లు కి హద్దులు : తూర్పు : తిమ్మాపురం డొంక, **పడమర :** మెస్సర్స్ వంశీ కాటన్ ఇండస్ట్రీస్ కి చెందిన ఆస్తి, **ఉత్తరం :** కుప్పం వీరయ్య కు విక్రయించిన ఆస్తి, **దక్షిణం :** హద్దులు లేవు.

ఐటమ్ నెం. 2 : గుంటూరు, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, వీర అసోసియేట్స్ స్పిన్నింగ్ మిల్ ప్రక్కన, ఎన్. హెచ్. 5 రోడ్డుకి ఆనుకొని, గణపవరం గ్రామం, సర్వే నెం. 131 ఎ/ఎ, 131-ఎ/బి, 130/సి, 132/7 వద్ద గల మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్‌కి చెందిన ప్లాంట్ మరియు మెషినరీ.

ఆస్తి నెం. 2 : శ్రీమతి తుబాటి కస్తూరి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ తుబాటి రామారావు గారి తల్లి పేరిట గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, హైస్కూల్ రోడ్డు, వెటర్నరీ హాస్పిటల్ దగ్గర, గణపవరం గ్రామం, డి.నెం. 182 వద్ద 14.50 సెంట్లు లేదా 701.80 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస స్థలము అందలి ఆర్‌సిసి రూఫ్ పాత బిల్డింగ్ (ఆమోదించబడిన ప్రణాళిక లేకుండా నిర్మించబడినది, కాబట్టి వాల్యుయేషన్ ప్రయోజనం కోసం సైటు విలువ మాత్రమే పరిగణించబడుతుంది) (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4401/1974, తేది : 29-08-1974) **హద్దులు : తూర్పు :** బజారు - 64 1/2 లింకులు, **పడమర :** సర్కారు డొంక - 65 1/2 లింకులు, **ఉత్తరం :** జెట్టి నాగేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి - 226 లింకులు, **దక్షిణం :** చివుకుల సూర్యనారాయణ గారికి చెందిన ఆస్తి - 224 లింకులు.

ఆస్తి నెం. 3 : శ్రీమతి ముప్పాళ్ళ పద్మావతి ఊరఫ్ చిన్నమ్మాయి, భర్త : కృష్ణారావు గారి పేరిట గుంటూరుజిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, హైస్కూల్ రోడ్డు, సర్వే నెం. 217, దగ్గరి డోర్ నెం. 5-9 వద్ద 278 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి గ్రౌండ్ / ఫస్ట్ ఫ్లోర్ (ప్లింత్ ఏరియా 1390 చ॥అ॥ ప్రతి ఒక్క ఫ్లోర్) నివాస భవనముతో సహా. (గిఫ్ట్ డీడ్ నెం. 8557/2009, తేది : 24-12-2009 మరియు సేల్ డీడ్ నెం. 3457/2000, తేది : 04-10-2000) **హద్దులు : తూర్పు :** హైస్కూల్ రోడ్డు - 50 లింకులు, **పడమర :** గల్లి బజారు - 46 లింకులు, **ఉత్తరం :** తుబాటి శివరామకృష్ణ గారి ఆస్తి - 125 లింకులు, **దక్షిణం :** వాలేటి సింగయ్య గారి ఆస్తి - 145 లింకులు.

తేది : 31-10-2025
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రాళ్లతో కొట్టి పిడుగురాళ్లలో దారుణ హత్య

మృతుడు కొమ్ము సంతోష్‌రావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలో వ్యక్తిని దారుణంగా రాళ్లతో కొట్టి హత్య చేసిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పట్టణ సీఐ వెంకటరావు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన కొమ్ము సంతోష్ రావు(37) మద్య సేవించేందుకు అదే కాలనీ చెందిన షేక్ సుభానితో కలిసి ఇద్దరమ్మ కాలనీకి వెళ్లే మార్గ మధ్యలో ఉన్న పాడుబడిన ఇంట్లోకి వెళ్లి ఇద్దరూ మద్యం సేవించారు. సంతోష్‌రావు తనతో లైంగిక సంబంధం పెట్టుకోవాని, తన కోరిక తీర్చాలని సుభానిని కోరడంతో దానికి సుభాని నిరాకరించాడు. దీనిపై ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సుభాని తన స్నేహితుడైన నూర్‌బాషా సైదావలికి ఫోన్ చేసి పిలిచాడు. అతను వచ్చాక ఇద్దరూ కలిసి సంతోష్‌రావును రాళ్లతో కొట్టి చంపారు. అనంతరం వీరిద్దరూ రక్తపు మరకలతో బైపాస్ నుంచి పట్టణంలోకి వస్తుండగా బీట్ నిర్వహిస్తున్న పోలీసులు గమనించి విచారణ చేయగా హత్య చేసినట్లు తెలిసి అదుపులో తీసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారైలున్నారు. లైంగిక అంశాలే కారణమా? మరేమైనా ఉన్నాయా? హత్యలో ఇంకెవరైనా పాల్గొన్నారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వరదల్లో మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో కొద్దికాలం కిందట వచ్చిన వరదల వల్ల విజయ్ భాస్కర్ నగర్ కు చెందిన నేలపాటి భరత్ (14) ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించాడు. బాలుడు కుటుంబానికి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ప్రభుత్వం తరపున గురువారం 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పి.కష్ణ కాంత్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వలివేటి మురళీకష్ణ, నీటి సంఘాల చైర్మన్ భూష బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రభుత్వ వైద్య కళాశాల ల ను టిడిపి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ గురువారం ప్రజా ఉద్యమంలో భాగంగా, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నులకపేటలోని 12వ వార్డు అధ్యక్షులు షేక్ నాగూర్ వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేస్తూ మద్దతు తెలియజేసిన వార్డులోని ప్రజలు కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరుజిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మరియు 12వ వార్డు ఇంచార్జ్ మేడా వెంకటేశ్వరరావు(పండు), పట్టణ మైనార్టీ సెల్ ఉప అధ్యక్షులు ఎస్.కె ఆలీ, వార్డు ప్రధాన కార్యదర్శి కె సుందరయ్య,వార్డు ఎస్సీ నాయకులు కుక్కమూడి మోహన్, కే శేఖర్,వార్డు యూత్ ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అధికారుల పరిశీలన

ప్రజాశక్తి - ఫిరంగిపురం

బేతపూడిలోని హరిదాసుల కాలనీలో తుపాన్ కారణంగా 15 ఇళ్ల సర్వీస్ వైర్లు తెగిపోవడంపై అధికారుల స్పందించారు. విద్యుత్ ఏఈ దుర్గాప్రసాద్ హరిదాసుల కాలనీలో గురువారం పర్యటించి రెండు విద్యుత్ స్తంభాలు అవసరమని నిర్ధారించారు. సత్వరమే వాటిని సమకూరుస్తామని, కొత్త వైర్లు వేస్తామని చెప్పారు. కార్యక్రమంలో లైన్ మెన్ రవి కుమార్, దారా మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

చోరీ కేసును ఒక్కరోజులో ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని ఓ ఎలక్ట్రికల్ దుకాణంలో దొంగతనం చేసిన ముద్దాయిని 24 గంటల్లోనే అరెస్టు చేసినట్లు నరసరావుపేట 1వ పట్టణ సిఐ ఫిరోజ్ తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రాజరాజేశ్వరి ఎలక్ట్రికల్ షాప్ యజమాని దేశి సుబ్రహ్మణ్యం షాపులో మంగళవారం రాత్రి షాపులో పనిచేసే గుమస్తా కరీముల్లా రెండు చైన్లు, రూ 30 వేలు దొంగిలించినట్లు ఫిర్యాదు చేశారన్నారు. పోలీసులు వెంటనే కేసును దర్యాప్తు చేసి సాతులూరి గ్రామానికి చెందిన కరిముల్లాని ఉదయం అరెస్ట్ చేసి, తన వద్ద నుండి దొంగిలించబడిన 2 చైన్లు రూ 26,500 వేలు స్వాధీనం చేసుకున్నామన్నారు. దొంగతనం జరిగిన 24 గంటల్లోనే ముద్దాయిని అరెస్ట్ చేసి అపహరణకు గురైన సొత్తుని స్వాధీనం చేసుకున్న సిబ్బందిని డి.ఎస్.పి ఎం. హనుమంతరావు అభినందించారు. సమావేశంలో ఎస్సై వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆకుమచ్చ తెగులు నివారణపై అవగాహన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పత్తి పంటలో ఆకు మచ్చ తెగులు వృద్ధి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కేంద్రీయ సస్య రక్షణ కేంద్రం ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి కె.వీరయ్య చౌదరి అన్నారు. మండలంలోని గొట్టిపాడు గ్రామంలో ప్రత్తి పంటలో పొలంపిలుస్తోంది కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి షేక్. సుగుణ బేగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కె.వీరయ్య చౌదరి మాట్లాడుతూ ప్రత్తి పంట 120 రోజుల దశలో ఉన్నప్పుడు పంటలో చాళ్ళ ఏర్పాటు చేసి మొక్కలలో గాలి, కాంతి ప్రసారణను పెంచాలి.ప్రతిలో తేమ ఎక్కువగా ఉంటే,నీడలో ఆరాబెట్టడం మంచిది.5గ్రా/లీ బోరాక్స్ 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చెయ్యాలి.కాయ కుళ్ళుని తగ్గించడానికి 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ (సి. ఓ.సి) 0.1గ్రా. స్ట్రెప్టో సైక్లిన్/లీ మొక్కల క్రింది భాగపు కొమ్మలు మరియు పచ్చటి కాయలు తడిసేలా పిచికారీ చేయాలి.ఆకు మచ్చ తెగులు వద్ది చెందకుండా ఉండడానికి ముందస్తు చర్యగా 3గ్రా./లీ.మాంకోజేబ్ లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ పిచికారీ చెయ్యాలి.గూడ,కాయ రాలడం ఎక్కువగా ఉంటే ప్లానోఫిక్స్ 0.25 మిల్లీ /లీ మోతదులో పిచికారీ చెయ్యాలి.20 నుండి 22 కణుపుల ఎత్తులో ప్రధాన కాండపు తల త్రుంచడం లాంటివి చేయాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి షేక్. సుగుణ బేగం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వారు 2025-26 ప్రత్తి సీజన్ లో కనీస మద్దతూగా ధర క్వింటా ఒక్కింటికి రూ. 8,110/-లు చొప్పున కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ)ద్వారా ప్రత్తి కొనుగోలు చేయుటకుగాను కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, రైతులు ప్రత్తిని తెచ్చి అమ్ముకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని అన్నారు. కార్యక్రమంలో వి.హెచ్. ఎ.షణ్ముఖ, రైతులు పాల్గొన్నారు.

9 ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి - కొల్లిపర

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న 9 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేశామని కొల్లిపర ఎస్సై పి.కోటేశ్వరరావు గురువారం తెలిపారు. మున్నంగి ఇసుక రీచ్లో దాడులు నిర్వహించి వీటిని స్వాధీనం చేసుకున్నామని, నిందితులపై కేసుల నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం తహశీల్దార్ కార్యాలయానికి సమాచారం అందించామని చెప్పారు.

యువకుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ గ్రామం కొలకలూరు కు చెందిన షేక్ ఖాజావలి (20) బుధవారం కొమ్మమూరు కాల్వలో దూకి గల్లంతైన సంగతి తెలిసిందే. కుటుంబ సభ్యులు పోలీసులు గాలించిన మీదట గుడివాడ వద్ద కాలువలో ఖాజావలి మృతదేహం గురువారం సాయంత్రం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఇంజినీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ఖాజావలి మృతిపై కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు.

వ్యభిచార స్థావరంపై పోలీసులు దాడి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులో వ్యభిచార గృహంపై వన్‌టౌన్ పోలీసులు గురువారం దాడి చేసి ముగ్గురు మహిళలను, ఇరువురు యువకులను అదుపులోకి తీసుకున్నామని సిఐ షేక్. ఫిరోజ్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో శాంతి భద్రతల స్థాపనకు, చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ బృందం గురువారం దాడి చేసింది. వన్‌టౌన్ ఎస్ఐ విజయకుమార్ ఆధ్వర్యంలో గుంటూరు నుండి వచ్చిన బృందం నాజరుపేటలోని ఓ ఇంటిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు పట్టుబడ్డారు. వీరిని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు.

రోడ్లపై తిరిగితే కేసులు : ఎస్ఐ

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతూ, మద్యపానం చేయిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తే నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని తాడేపల్లి ఎస్సై ఎస్కే ఖాజావలి హెచ్చరించారు. బుధవారం రాత్రి బహిరంగంగా మద్యం చేయిస్తున్న ఐదుగురిని, అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతున్న మరో 20 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజల జీవన విధానానికి ఆటంకం కలిగించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

కిట్స్ అధ్యాపకునికి అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

శ్యామ్‌సుందరరావును అభినందిస్తున్న కళాశాల చైర్మన్

కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ - డేటాసైన్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ తలకోల శ్యామ్‌సుందరావు డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జాతీయ అవార్డును అందుకున్నారని కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందరరావును గురువారం చైర్మన్ అభినందించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో జరిగిన ఎంపికలలో భాగంగా, దక్షిణాది రాష్ట్రాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ - డేటా సైన్స్ విభాగంలో అత్యంత ప్రతిభావంతులైన, నైపుణ్యం కలిగిన వారిలో శ్యామ్‌సుందరరావు అవార్డుకు ఎంపికయ్యారన్నారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, సిఎస్ఇ-డిఎస్ విభాగాధిపతి డాక్టర్ బి.భానుప్రకాష్, అధ్యాపక సభ్యులు డాక్టర్ శ్యామ్‌సుందరరావు అభినందించారు.

ఫార్మసీ విద్యతో ఉత్తమ ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న వినయ్‌తేజ

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కాలేజిలో విజన్‌టెక్ ప్రైవేటు లిమిటెడ్ సహకారంతో మెడికల్ కోడింగ్, ఫార్మకో విజిలెన్స్, క్లినికల్ శాస్, క్లినికల్ రీసెర్చ్ రంగాలలో ఉపాధి అవకాశాలపై సెమినార్ నిర్వహించారు. విజన్‌టెక్ సిఇఒ వినయ్‌తేజ మాట్లాడుతూ నూతన ఔషదాల ఆవిష్కరణలో నిర్వహించే ప్రీ క్లినికల్ ట్రయల్స్, క్లినికల్ ట్రయల్స్, డేటా కలెక్షన్, నూతన ఔషధాల ప్రవేశాల కోసం చేయాల్సిన దరఖాస్తు మొదలైన శాఖలలో ఉత్తమ ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. మన దేశంలో హైదరాబాద్, విశాఖపట్టణం, బెంగుళూరు, ముంబై, న్యూఢిల్లీ వంటి పట్టణాల్లో బహుళజాతి సంస్థలను ప్రారంభించారని, వారికి అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకొని ఉత్తమ ఉపాధి పొందవచ్చన్నారు. ఆయా రంగాలలో విజన్‌టెక్ సంస్థ విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ఏర్పాటు చేసిన వివిధ కోర్సుల వివరాలను వివరించారు. అనంతరం వినయ్‌తేజను కళాశాల యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి.నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మ డి.డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, హెచ్‌ఒడి డాక్టర్ ఎన్.హేమకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కామేశ్వరశాస్త్రి

స్థానిక టిజెపిఎస్ కాలేజిలో గురు వారం తల్లిదండ్రులు-విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్ కామేశ్వరశాస్త్రి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో డిగ్రీ కీలకదశ అని, జీవితంలో స్థిరపడటానికి సంబంధి ంచిన నిర్ణయాలు తీసుకుంటారన్నారు. డిగ్రీ పూర్తి అయ్యేసరికి ప్రతి ఒక్కరూ జీవితాలలో స్థిర పడే విధంగా సిద్ధంగా ఉండే విధంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కళాశాలలో ఉన్న ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి, స్పోర్ట్స్ వంటి వాటిల్లో పాల్గొని శారీరకరంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. ఏదైనా అర్థం కాకపోతే అధ్యాపకులను అడిగి తెలుసుకుంటూ చక్కని లైబ్రరీని వినియోగించుకుని అభివద్ధిపదంలో ముందుకు వెళ్లాలని కోరారు. ముఖ్యంగా మొబైల్, ఇంటర్నెట్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా మాయలో పడకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భానుమురళి, ఇంటర్ ఇంచార్జ్ జి.సురేష్ కుమార్, మేజర్ పి.కుమార్‌రాజా, డాక్టర్ జె వి సుధీర్‌కుమార్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు లేమల్లె విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో యోగాలో లేమల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు షేక్.అఫ్రిన్, బన్నరావూరి లక్ష్మీప్రియ గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఇటీవల తాడికొండ మండలం, రావెలలో 4వ తేదీన జరిగిన పోటీల్లో లేమల్లె విద్యార్థులు సత్తెనపల్లి డివిజన్ తరపున పాల్గొన్నారు. లేమల్లె నుండి డివిజన్ స్థాయిలో 9 మంది ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యా యిని ఎన్.అరుణశ్రీ తెలిపారు. ఈ సంద ర్భంగా అఫ్రిన్, లక్ష్మీప్రియను ప్రధానోపాధ్యాయురాలు సాధినేని నీలిమ, ఉపాధ్యా యులు, గ్రామస్థులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

జిందాల్ ప్లాంట్‌ను సందర్శించిన తమిళనాడు ఉన్నతాధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

తమిళనాడు డిఎంఎ మధుసూదన్‌రెడ్డితో నగర కమిషనర్

ఘన వ్యర్థాలను పర్యావరణహితంగా నిర్వహించడానికి, నగరాల్లో డంపింగ్ యార్డ్‌లు లేకుండా చేయడానికి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లు దోహదపడతాయని తమిళనాడు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. సాలిడ్ వేస్ట్‌మేనేజ్మెంట్ స్టడీ టూర్‌లో భాగంగా తమిళనాడు మున్సిపల్ విభాగం నుండి గుంటూరు వచ్చిన మధుసూదన్‌రెడ్డి, మదురై కార్పొరేషన్ కమిషనర్ చిత్ర విజయన్, హొసూర్ కార్పొరేషన్ ఈఈ విక్టర్ జ్ఞానరాజ్, ఏఈ (డిఎంఎ) రవిచంద్రన్ గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నాయుడుపేటలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, నగరంలోని ఎంఆర్ఎఫ్, వెట్, విండ్రో, వర్మి కంపోస్ట్ యూనిట్స్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా తొలుత ప్లాంట్ సామర్థ్యం, పనితీరు, అవసరమైన వ్యర్థాలు, ఏఏ మున్సిపాల్టీల నుండి ఎంత చెత్త వస్తుంది, ఎంత విద్యుత్ ఉత్పత్తి అవుతుంది, ఉత్పత్తి అయిన విద్యుత్ వినియోగం, విక్రయాలు, వ్యర్థాల నుండి వచ్చే బూడిద నిర్వహణ, పర్యావరణ అంశాలు తదితర వివరాలను జిందాల్ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ జిందాల్ ప్లాంట్ నిర్వహణలో వ్యర్థాల తరలింపునకు జిఎంసి నోడల్ కార్పోరేషన్‌గా ఉండి, ప్రతిరోజు షుమారు 4 వందల టన్నుల వ్యర్థాలను పంపుతున్నామన్నారు. దీని వలన గుంటూరు నగరంలో ఎక్కడా డంపింగ్ యార్డ్‌లు లేకుండా వీలు పడుతుందన్నారు. అలాగే ఏటుకూరు రోడ్‌లో వెట్, విండ్రో, వర్మి కంపోస్ట్ యూనిట్స్ ద్వారా ఘన వ్యర్థాలను నిర్దేశిత ఎన్జీటి గైడ్ లైన్స్ మేరకు నిర్వహణ చేస్తున్నామని తెలిపారు. అనంతరం డిఎంఏ బృందం జిందాల్ ప్లాంట్‌లోని టిప్పింగ్‌ఫ్లోర్, గ్రాప్ కంట్రోల్ రూమ్, బాయిలర్స్, ఫ్లూగ్యాస్ క్లీనింగ్ సిస్టం, సిబ్బంది, డీసిఎస్ కంట్రోల్ రూమ్‌లు, వాటి పనితీరును అడిగి తెలుసుకొని, ప్లాంట్ కెపాసిటి, ప్రస్తుతం వస్తున్న వ్యర్థాలు, పంపుతున్న మునిసిపాలిటీలు, రోజువారీ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, వ్యర్థాల నిర్వహణ వంటి సమగ్ర వివరాలతో డాక్యుమెంట్ అందించాలని కోరారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో డిఎంఏ బందం, నగర కమిషనర్ మొక్కలు నాటారు.పర్యటనలో ఎస్ఈ సుందర్రామిరెడ్డి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, జిందాల్ ప్లాంట్ ఏపి ప్రెసిడెంట్ ఎంవీ చారి బందం పాల్గొన్నారు.

ఎస్ఐ సహా ముగ్గురు పోలీసులు సస్పెన్షన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలీస్ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా క్రమశిక్షణా రాహిత్య చర్యలు లేదా అధికార దుర్వి ని యోగానికి పాల్పడిన పోలీ సులను ఎవరైనా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పి వకుల్ జిందల్ హెచ్చరించారు. నగరం పాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్కె సలాం, హెడ్ కానిస్టేబుల్ బి. రమేష్ తమ అధికారిక విధుల్లో ప్రైవేట్ వ్యక్తుల జోక్యాన్ని అనుమతించి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించి నట్లు తేలడంతో వారిని సస్పెండ్ చేశారు. అదే విధంగా పెదకాకాని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బి. సురేష్ కుమార్, హెూంగార్డు హరీష్ కలసి బహిరంగ మద్యపానం చేస్తున్న వ్యక్తుల వద్ద నుండి రూ.3,000 డిమాండ్ చేసి స్వీకరించినట్లు విచారణలో తేలడంతో, వారిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజాసేవ అనే విలువలకు ప్రధమ స్థానం ఇచ్చి ప్రజలకు ఉత్తమమైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి రెండు వారాల సెలవులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీకి ఈనెల 7వ తేదీ నుంచి 23 వరకు సెలవులు ప్రకటించినట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని, వారి శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని యూనివర్సిటీ అంతటా సమగ్రంగా శానిటైజేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ప్రకటన లో పేర్కొన్నారు. ఈ రోజుల్లో మెస్‌తో పాటు వంట గదులు, హాస్టళ్లు మొత్తం పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు. సెలవులు ప్రకటించిన నేపథ్యంలో హాస్టల్ విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ సూచించారు.

అన్ని దానాల్లో అన్నదానం శ్రేష్టమైనది

ప్రజాశక్తి-గుంటూరు

అన్నక్యాంటిన్‌లో భోజనం చేస్తున్న వెంకట్ ఇక్కుర్తి

అన్ని దానాల్లో అన్నదానం శ్రేష్టమైనదని ప్రముఖ విద్యావేత్త, ఎన్ఆర్ఐ వెంకట్ ఇక్కుర్తి ఐ.వి.యల్.యన్ శర్మ అన్నారు. గురువారం మధ్యాన్నం ఆయన నగరంలోని అమరావతి రోడ్డులోని ఐ.డి హాస్పిటల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ని సందర్శించి భోజనం చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్నా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ పథకానికి ఎన్ఆర్ఐలు కూడా చేయూత ఇవ్వాలని, దానికి తనవంతు కృషిగా అమెరికాలోని ఎన్ఆర్ఐ స్నేహితులతో చర్చిస్తానని అన్నారు. కార్యక్రమములో అన్న క్యాంటీన్ నిర్వాహకులు, జిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

చిప్స్ ఫార్మసీ కాలేజీలో జాతీయ స్థాయి వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

బహుమతి పొందిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో ఐపిఎ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ స్థాయి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కళాశాల నుండి వివిధ స్థాయిలలో ప్రతిభ చూపి ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది ఆయా కాలేజిల తరపున పాల్గొన్నారని చిప్స్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర తెలిపారు. విద్యార్థుల్లో ప్రసంగ నైపుణ్యాలను అభివృద్ధి చేయటానికి నిర్వహించిన ఈ పోటీలకు 'డిజిటల్ హెల్త్ రెవల్యూషన్:ఫార్మసీ ఇన్‌టెక్ ఏజ్' అనే సమకాలీన అంశాన్ని థీమ్‌గా ఎంచుకున్నట్లు చెప్పారు. ఎలక్యూషన్ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.రవి, డాక్టర్ ఈశ్వర్ పోటీలను పర్యవేక్షించగా, జడ్జిలుగా డి.లక్ష్మణ్, డాక్టర్ ఆర్.హఫీజ్ బాష, డాక్టర్ నూతలపాటి అరవింద్ వ్యవహరించారు. డాక్టర్ ఎ.రమేష్ మాట్లాడుతూ ఫార్మసీ అనేది కేవలం ఔషధాల తయారీ రంగం మాత్రమే కాదని, ఇది మానవ జీవన ప్రమాణాలను మెరుపరిచే శాస్త్రం, ఫార్మసిస్ట్ ఒక ఆరోగ్య సంరక్షణభాస్వామిగా సేవలు అందించాలన్నారు. పోటీల్లో కెవిఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కాలేజి విద్యార్థిని ఎన్.తేజస్విని మొదటి బహుమతి, రైపర్ కాలేజి విద్యార్థి జెడ్.ఐడా క్రూపా ఆలివ్ రెండో బహుమతి పొందారు. విజేతలకు నగదు బహుమతితో పాటు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఫైనల్స్ డిసెంబర్‌లో బెంగుళూరులో జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.